ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 02-09- 2026 | సంపుటి: 17, సంచిక: 151, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

ప్రపంచస్థాయి వర్సిటీల ఆఫ్‌షోర్ క్యాంపస్‌లకు

హైదరాబాద్ వేదిక

నార్త్‌ఈస్టర్న్, యూనివర్సిటీ ఆఫ్ లండన్‌కు గ్రీన్ సిగ్నల్

హార్వర్డ్‌తో ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు

2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

యువతకు అంతర్జాతీయ విద్య, నైపుణ్యాలకు కొత్త అవకాశాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (ప్రజాకలం)

హైదరాబాద్‌ను భారతదేశంలోనే తొలి, అతిపెద్ద గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి నగరాన్ని కేంద్రంగా మార్చేందుకు చర్యలు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇటీవల యూకే, అమెరికా పర్యటనలో సాధించిన పురోగతిపై తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాల లను భాగస్వామ్యాలు, ఆఫ్‌షోర్ క్యాంపస్‌ల ద్వారా హైదరాబాద్‌కు తీసుకురావాలని సీఎం సూచించారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, పుణులు, ప్రభుత్వ అధికారులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు, కోర్సులను అభ్యసించే అవకాశం కల్పించడమే లక్ష్యమన్నారు.

ఆఫ్‌షోర్ క్యాంపస్‌లకు అంగీకారం

తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం యూకే, అమెరికా పర్యటనలో కీలక పురోగతి సాధించింది. బోస్టన్‌కు చెందిన నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ లండన్‌లు భారత్‌లో తమ తొలి ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను

తరువాయి 2వ పేజీలో...

మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిలను

ఏం చేద్దాం?

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీపై గంట పాటు చర్చ

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (ప్రజాకలం)

తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు హస్తినకు చేరాయి. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామితో పాటు మంత్రి కొండా సురేఖ ఢిల్లీకి వెళ్లారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (పార్టీ సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాయంత్రం సమావేశం అయ్యారు. దాదాపు గంటపాటు జరిగిన ఈ భేటీలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలన, రాష్ట్రంలో ఇటీవలి రాజకీయ పరిణామాలు, అలాగే దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి చిన్నారెడ్డి కి సంబంధించిన అంశాలపై ఇరువు రు నేతలు చర్చించారు. మంత్రివర్గ విస్తరణ లేదా ప్రక్షాళన, నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించిన అవకాశాలపై కూడా ఈ సందర్భంగా చర్చ జరిగినట్లు సమాచారం. అయితే సీఎం రేవంత్ రెడ్డి తన అధికారిక కాన్వాయ్ లేకుండా, కేవలం తన వ్యక్తిగత సహాయకుడితో కలిసి వేణుగోపాల్ నివాసానికి వెళ్లినట్లు తెలిసింది. ఇక మంత్రివర్గ విస్తరణపై చర్చలు ముమ్మరం కా వడంతో మంత్రి పదవులు ఆశిస్తున్న పలువురు ఎమ్మెల్యేలు.. మల్‌రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు కూడా హస్తిన బాటపట్టారు. ఇదిలా ఉండగా, బుధవారం ఉదయం ఏఐసీసీ ఇన్‌చార్జీ,

తరువాయి 2వ పేజీలో...

పడకేసిన పభుత్వ పాలన

కాంగ్రెస్ విధానాలపై బీజేపీ ఎంపీ డా. కే లక్ష్మణ్ విమర్శలు

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (ప్రజాకలం)

కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు.. దోపిడీ పాలన అని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పడకేసిందని బీజేపీ ఎంపీ డా. కే లక్ష్మణ్ విమర్శించారు. అధికారం కోసం ఆరాటం.. అంతర్గత కుమ్ము లాటలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. లక్షల కోట్ల అప్పు చేస్తూ కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. మంగళవారం బీజే పీ రాష్ట్ర కార్యాలయంలో వెయ్యి రోజుల కాం గ్రెస్ పాలనపై ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీకి మూటలు మోయడం తప్ప ప్రజలకు చేసిందేమీలేదని మండిపడ్డారు.

తరువాయి 2వ పేజీలో...

తుమ్మిడిహట్టి ఎత్తుపై

సీడబ్ల్యూసీ సమావేశం

బరాజ్ ఎత్తుతో కలిగే ప్రయోజనాలు వివరించిన సర్కార్

పాత ఒప్పందం మేరకే నిర్మించాలన్న మహారాష్ట్ర ప్రభుత్వం

ఏకాభిప్రాయం కోసం రెండు వారాల తర్వాత మరో భేటీ

చర్చలు సానుకూలంగా జరిగాయి : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (ప్రజాకలం)

తుమ్మిడిహట్టి బరాజ్‌పై ఢిల్లీలో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో తెలంగాణ, మహారాష్ట్ర ఉన్నతాధి కారుల మధ్య మంగళవారం సుధీర్ఘ సమావేశం జరిగింది. సీడబ్ల్యూసీ చైర్మన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రాణహిత నదిపై తెలంగాణ ప్రతిపాదించిన తుమ్మిడి హట్టి బరాజ్ నిర్మాణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా బరాజ్ ఎత్తు, సాంకేతిక అంశాలు, అంతర్రాష్ట్ర సమస్యలపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్లతో సమీక్షించారు. తుమ్మిడిహట్టి బరాజ్ ఎత్తును

తరువాయి 2వ పేజీలో...

అరెస్టులు, కేసులతో

పోరాటాన్ని ఆపలేరు

ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే నిర్బంధాలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

వెయ్యి రోజుల పాలనపై మహేశ్వర్ రెడ్డి చార్జ్‌షీట్

అరెస్టులను ఖండించిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులు

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (ప్రజాకలం)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తయిందంటూ 'ప్రజాపాలన'పేరుతో ప్రచారం చేసుకుంటుందని, అయితే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గ్యారెంటీల్లో ఎన్ని నెరవేర్చారో? చెప్పాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అత్యంత ఆందోళనకరమైన, దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటుందని, ప్రజలు వెయ్యి తిప్పలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఎమర్జెన్సీ కంటే భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

ఇది 'ప్రజాపాలన కాదు.. ప్రజా వంచన పాలన' అని ధ్వజమెత్తారు. నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డిని పరామర్శించేందుకు వెళ్లకుండా మంగళవారం ఆయనను పోలీసులు తార్నాకలో గృహ నిర్బంధం చేసి, అనంతరం గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీస్‌స్టేషన్ వద్ద రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో నిర్బంధ పాలన నడుస్తోందని, మహబూబ్‌నగర్‌లో కాలేజీ విద్యార్థులపై లాఠీచార్జి చేశారని, పాలిటెక్నిక్ విద్యార్థులను అడ్డుకున్నారని, బీజేపీ నేతలను హౌస్ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ కేసులు, అరెస్టులకు భయపడబోమని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని, ప్రజలను ఏకం చేసి ప్రభుత్వ ంపై 'ప్రజా పోరాటం' సాగిస్తామని పేర్కొన్నారు. కాగా బీజేపీ కార్యాలయం, బీజేపీ నాయకులపై కాంగ్రెస్ దాడుల నేపథ్యంలో రాంచందర్‌రావుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'సడక్ సే సదన్ తక్' కాంగ్రెస్‌పై పోరాటాలను కొనసాగించాలని ఆయన భరోసా ఇచ్చారు.

వెయ్యి రోజులు అబద్ధాలు మోసాలు: బీజేఎల్పీ నేత ఏలేటి

'వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో 'వెయ్యి అబద్ధాలు మోసాలు' తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం.. కేవలం కుంభకోణాలు, అవినీతి పాలన మాత్రమే కొనసాగుతుంది' అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు.

మంగళవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ చార్జ్‌షీట్ విడుదల చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను సీఎం రేవంత్ విస్మరించారని విమర్శించారు. అనంతరం నల్లగొండకు వెళ్లకుండా మహేశ్వర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి మలక్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్

సిరిసిల్ల నేతన్న

మరో అద్భుతం

అగ్గిపెట్టెలో పట్టే చీర తయారీ

మూడు గంటల్లో చేనేత మగ్గంపై నేసిన వెల్ది హరిప్రసాద్

చీర పొడవు ఐదున్నర మీటర్లు - ఈ రికార్డు కోసం సంవత్సరం పాటు సాధన

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 1 (ప్రజాకలం) : సిరిసిల్లకు చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ మరో అద్భుతాన్ని ఆవిష్కరించాడు. సాంప్రదాయ చేనేత మగ్గంపై కేవలం 2 గంటల 50 నిమిషాల్లో 5.5 మీటర్ల పొడవు, 45 అంగుళాల వెడల్పు గల పూర్తి చేనేత చీరను తయారు చేశాడు. అనంతరం అదే చీరను అవలీలగా అగ్గిపెట్టెలో పెట్టాడు. విశ్రాంతి తీసుకోకుండా పూర్తిగా మగ్గంపైనే చీరను తయారు చేశాడు.సహజంగా ఒక చీరను తయారు చేయాలంటే, మూడు నుంచి నాలుగు రోజుల సమయం పడుతుంది. కానీ ఈయన మాత్రం మూడు గంటల్లోనే చీరను తయారు చేశాడు. ఈ రికార్డు కోసం సంవత్సరం పాటు సాధన చేసినట్టు హరిప్రసాద్ తెలిపారు. చీరను నేస్తున్న సమయంలో స్థానికులు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున వచ్చి తిలకించారు. ఆగస్టు 7న చేనేత దినోత్సవ సందర్భంగా రికార్డు సృష్టించాడని తోటి నేత కార్మికులు అభినందించారు. భారతీయ చేనేత సంప్రదాయానికి, తెలంగాణ చేనేత కళాకారుల నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తుందని హరి ప్రసాద్ అన్నారు. చేనేత రంగానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావడం, యువతలో చేనేతపై ఆసక్తి పెంపొందించడం కోసం ఈ రికార్డు నెలకొల్పినట్లు హరిప్రసాద్ తెలిపాడు. సిరిసిల్ల నేతన్నల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడమే ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు.

సమాచార, పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకుడిగా డి.ఎస్. జగన్

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (ప్రజాకలం)

సమాచార, పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకుడిగా డి.ఎస్. జగన్ పదోన్నతి పొందారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా.. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం డి.ఎస్. జగన్ డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనకు పదోన్నతి సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రభుత్వం, ప్రజలు, మీడియా మధ్య సమన్వయాన్ని

తరువాయి 2వ పేజీలో...

ప్రపంచస్థాయి వర్సిటీల ఆఫ్‌షోర్ క్యాంపస్‌లకు

హైదరాబాద్ వేదిక

మొదటి పేజీ తరువాయి...

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించాయి. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, ఎస్ ఓ ఏ ఎస్ సంస్థలతోనూ చర్చలు సానుకూలంగా సాగాయి. ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు, పరిశ్రమల భాగస్వామ్యాలు, కొత్త బోధనా విధానాలు, అధ్యాపకుల భాగస్వామ్యంపై పరిశీలించేందుకు ఆయా సంస్థల ప్రతినిధి బృందాలు హైదరాబాద్‌ను సందర్శించనున్నాయి.

హార్వర్డ్‌తో కీలక భాగస్వామ్యం

డాక్టర్ ఎంనీఆర్ హెచ్ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో సీనియర్ ప్రభుత్వ, కార్పొరేట్ అధికారుల కోసం స్వల్పకాలిక ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించేందుకు హార్వర్డ్ యూనివర్సిటీ అంగీకరించింది. దీంతో పాలన, పరిశ్రమలు, పరిపాలనా రంగాల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ, నైపుణ్యాభివృద్ధికి అవకాశం లభించనుంది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎమ్ఐటి), లండన్ బిజినెస్ స్కూల్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ, ఇంపీరియల్ కాలేజ్ లండన్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థల ప్రతినిధులతో తెలంగాణ రైజింగ్ బృందం చర్చలు జరిపింది. అమెరికాలో నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ, వర్జీనియా టెక్ యూనివర్సిటీ ప్రతినిధులతోనూ సమావేశాలు నిర్వహించింది. వీటి ఫలితంగా పలు ఒప్పందాలు కుదరగా, త్వరలో మరిన్ని ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

ట్రిలియన్ డాలర్ల లక్ష్యానికి ఊతం

ఈ పర్యటన ఫలితాలు తెలంగాణ దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకు గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలతో కుదురుతున్న ఒప్పందాలు కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు...

హైదరాబాద్‌కు రానున్న ప్రపంచస్థాయి విద్యాసంస్థలు తెలంగాణతో పాటు దేశంలోని యువత, చిన్నారులకు కొత్త అవకాశాలను సృష్టిస్తాయని సీఎం అన్నారు. యువత ఈ అవకాశాలను పూర్తిస్థాయిలో విని యోగించుకుని ప్రపంచ స్థాయిలో పోటీపడగల నిపుణులుగా ఎదగడానికి అవసరమైన నైపుణ్యా లను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో యువత భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజలతో ఈ పురోగతిని పంచుకోవడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని సీఎం తెలిపారు. అత్యుత్తమ విద్యా అవకాశాలను అందించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌కు తానే నాయకత్వం వహిస్తానని వెల్లడించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచస్థాయి విద్యాసంస్థలు, క్రీడా సంస్థల భాగస్వామ్యం, తెలంగాణపై వాటి ప్రభావం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ తో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు.

పడకేసిన పభుత్వ పాలన

మొదటి పేజీ తరువాయి...

ప్రజల ఆశలపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నీళ్లు చల్లిందన్నారు. రాజ్యాంగాన్ని చేతి లో పట్టుకుని ఊరూరా తిరుగుతున్న రాహుల్‌గాంధీ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రా ల్లో రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకలను అరెస్టుచేసి.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారని తెలిపారు. వెయ్యిరోజుల పాలన లో కాంగ్రెస్ నాయకుల అక్రమాలు కప్పి పుచ్చడానికి తమపై భౌతిక దాడులు చేస్తూ, కాంగ్రెస్ దిగజారుడు రాజకీయా లకు పాల్పడుతున్నదని విమర్శించారు. శాంతియుత నిరసన చేస్తుంటే అరెస్ట్ చేసి ఎమర్జెన్సీ పాలనను తలపిస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు తెలియకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ అమెరికా పర్యటనను కేంద్రం అడ్డుకున్నది అబద్ధాలు చెప్తున్నారని ఫైరయ్యారు. రైతు భరోసా, అరకొర ఇచ్చి ఎగనామం పెట్టారని, నకిలీ విత్తనాలు, సకాలంలో యూరియా అందించక అభాసుపాలయ్యారన్నారు. వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇస్తామని ఒక్క రూపాయి ఇవ్వలేదని తెలిపారు. ఉచిత వైద్యం.. పచ్చి బోగస్ అని తేలిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు లేక వైద్యం అందని పరిస్థితి ఉందన్నారు. చిక్కడపల్లి లైబ్రరీకి వచ్చి ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటించి పారిపోయారని ఎద్దేవా చేశారు. విదేశాలు తిరిగే రాహుల్ గాంధీకి చిక్కడపల్లి లైబ్రరీ గుర్తురావట్లేదా? అని ప్రశ్నించారు. ఉస్మానియా వర్సిటీకు వెయ్యి కోట్లు ఇస్తానన్న సీఎం.. ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. వర్సిటీల్లో 50 శాతం పైగా ఖాళీలు ఉన్న భర్తీ చేయడంలేదన్నారు. మహిళలకు స్కూటీ, తులం బంగారం, షాది ముబారక్, కళ్యాణ లక్ష్మీ, సున్నా వడ్డీ అన్నీ శూన్యం అన్నారు.

హైడ్రా.. బుల్డోజర్ల రాజ్యం

పెద్దలకు రాజభవనాలు.. పేదలకు బుల్డోజర్లు అని ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రియల్ ఎస్టేట్ ప్రభుత్వమని ఆరోపించారు. హైద్రాబాద్ నగరం కాంక్రీటు జంగల్ అయిందని, కాంగ్రెస్ చేస్తున్న వాటికి రాజకీయ, న్యాయ పరమైన పోరాటాలు చేస్తామన్నారు. పేదల ఆస్తులు నిషేధిత జాబితాలో చేర్చితే.. వాళ్ళ బాధ వర్ణనాతీతమన్నారు. బీసీలకు అభివృద్ధిని పట్టించుకోవడంలేదని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ గాలికి వదిలేశారన్నారు. రేవంత్ ప్రభుత్వం దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఉద్యోగుల ఉసురు పోసుకుంటున్నదని ఫైరయ్యారు. తాము తెలంగాణ ప్రజల కోసం పోరాడుతామని, వాళ్ళ వెంట ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిలను ఏం చేద్దాం?

మొదటి పేజీ తరువాయి...

ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.. కేసీ వేణుగోపాల్‌తో సమావేశం కానున్నారు. మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిల అంశంపై అంశంపై ఈ ఇద్దరు నేతలు చర్చించే అవకాశం ఉంది. మరోవైపు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ భేటీ అయ్యారు. రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని ఆయన కోరినట్లు సమాచారం. ఇక రాష్ట్ర పార్టీకి సంబంధించిన సంస్థాగత, రాజకీయ వ్యవహారాలపై తదుపరి అంశాలపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఢిల్లీకి వెళ్లనున్నారు.

మంత్రి సురేఖకు హస్తిన పిలుపు.. మంత్రి కొండా సురేఖ కూడా మంగళవారం ఢిల్లీకి వెళ్లారు. మంత్రి సురేఖ.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అపాయింట్‌మెంట్ కోరడంతో అమెను ఢిల్లీకి పిలిపించారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, మంత్రి కొండా సురేఖ కూతురు సుష్మిత, మాజీ మంత్రి చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు వివరించారు. బుధవారం మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌తో చర్చించిన తర్వాత.. మంత్రి కొండా సురేఖకు అపాయింట్‌మెంట్ ఇస్తారనే ప్రచారం జరుగుతున్నది. సురేఖపై చర్యలు తీసుకోవాలని టీ పీసీసీ క్రమశిక్షణ కమిటీ పార్టీకి నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో పార్టీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొన్నది.

కేసీతో భేటీ కానున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి..

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసే అవకాశం ఉందని సమాచారం. పార్టీ అధిష్ఠానం తన కు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీని నాయకత్వానికి గుర్తు చేసేం దుకే తాను ఢిల్లీకి వచ్చానని రాజగోపాల్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. ఇబ్రాహీపట్నం ఎ మ్మెల్యే ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా ఢిల్లీకి చేరుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోటాలో మంత్రి పదవిని దక్కించుకునేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోటాలో మంత్రి పదవీ ఆశిస్తున్నారు. అందుకు ఢిల్లీలో చురుగ్గా లాబీయింగ్ చేస్తుండగా, మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా తన ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు సమాచారం.

అరెస్టులు, కేసులతో పోరాటాన్ని ఆపలేరు

మొదటి పేజీ తరువాయి...

అరెస్టులు అప్రజాస్వామికం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

బీజేపీ నేతల అరెస్టులు అప్రజాస్వామికమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల దాడిలో గాయపడిన బీజేపీ నాయకులను పరామర్శించేందుకు నల్లగొండకు వెళ్లకుండా రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులను హౌజ్ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. పోలీసులను అడ్డంపెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, తెలంగాణలో ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అప్రజాస్వామిక, నియంతృత్వ పాలనను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

ఇందిరమ్మ రాజ్యం ఇదేనా?: బండి సంజయ్, కేంద్రమంత్రి

దాడులు చేసే వారిని కాపాడుతూ పరామర్శకు వెళ్లే వారిని అరెస్ట్ చేయడమేంది? అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా?, బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిని ధ్వంసం చేసిన వాళ్లపై చర్యలేవని నిలదీశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడికి పాల్పడిన యూత్ కాంగ్రెస్ నేతలను రిమాండ్ ఎందుకు చేయలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు.

ప్రజాస్వామ్యం ఖూనీ: ఎంపీ డీకే అరుణ

రాంచందర్‌రావు అరెస్టు కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్నారు. బాధితులకు సంఘీభావం తెలపడానికి వెళ్లడం కూడా నేరమా? అని ప్రశ్నించారు. ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు.

సమగ్ర విచారణ జరపాలి : ఎమ్మెల్యే శంకర్

నల్లగొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం హేయమైన చర్య అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శించారు. మంగళవారం డీజీపీ కార్యాలయానికి బీజేపీ నాయకులతో కలిసి వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ రాష్ట్ర చీఫ్, నేతల అరెస్టును ఆయన ఖండించారు.

నిమ్మ ధరలు... పైపైకి...

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (ప్రజాకలం) :

పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు నిత్యావసర వస్తువుల ధరల భారం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటికే వంట నూనెలు, ఇతర నిత్యావసర వస్తువులు ధరలు భారీగా పెరగ్గా.. చక్కెర, ఉల్లిపాయల ధరలు కూడా పెరిగాయి.. తాజాగా.. ఈ బాటలో నిమ్మకాయ కూడా చేరింది. నిమ్మ ధరలుసైతం ఒక్కసారిగా పెరిగాయి.తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ మార్కెట్లో ఉల్లి, పంచదార ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో రోజువారీ కిరాణాల ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. గతంలో కిలో రూ.25 నుంచి రూ.35 మధ్య లభించిన ఉల్లిపాయలు.. ప్రస్తుతం.. కిలో రూ.55 నుంచి రూ.70 వరకు చేరింది. అలాగే చెక్కర ధర కూడా పెరిగింది. గతంలో కిలో చెక్కర రూ.45 నుంచి రూ.48 వరకు ఉండగా.. ప్రస్తుతం కిలో చెక్కర రూ. 65 నుంచి రూ. 70కి పెరిగింది. ఇదేబాటలో నిమ్మకాయ కూడా చేరింది. నిమ్మకాయ ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి.ఎకనామిక్స్ ఆన్‌లైన్ కోర్సులు ఎంచుకోవడంనిమ్మకాయల ధరలకు రెక్కలొచ్చాయి. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పంట దిగుబడులు తగ్గడం, మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేకపోవడంతో ధరలు పెరిగాయి. ఏప్రిల్, మే నెలల్లో డజను ధర రూ. 100 పలికింది. జూన్, జులై నెలల్లో రూ.30 నుంచి రూ. 40వరకు చేరింది. అయితే, నాలుగైదు రోజుల నుంచి నిమ్మ ధర రికార్డు స్థాయిలో పెరగడమే కాకుండా ఏకంగా డజను రూ. 120కు చేరడంతో వినియోగదారులు బెంబెలెత్తుతున్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు పెరగడంతో అల్లాడుతున్న వినియోగదారునికి ఆకాశాన్నంటుతున్న నిమ్మ ధరలు శరాఘాతంగా మారాయి.

తుమ్మిడిహట్టి ఎత్తుపై సీడబ్ల్యూసీ సమావేశం

మొదటి పేజీ తరువాయి...

గతంలో మహారాష్ట్ర అంగీకరించిన 148 మీటర్లకు బదులుగా 152 మీటర్లకు పెంచేలా ఆ రాష్ట్రాన్ని ఒప్పించేందుకు తెలంగాణ అధికారులు తమ ప్రతిపాదనలను సమావేశంలో వివరించినట్లు తెలిసింది. బరాజ్ ఎత్తు పెంపుతో తెలంగాణకు కలిగే ప్రయోజనాలను అధికారులు మహారాష్ట్ర దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే, 152 మీటర్ల ఎత్తుపై మహారాష్ట్ర నుంచి స్పష్టమైన నిర్ణయం వెలువడలేదని తెలుస్తోంది. 152 మీటర్ల ప్రతిపాదనకు అంగీకారం కుదరని పరిస్థితుల్లో కనీసం 150 మీటర్ల ఎత్తుకైనా అంగీకరించాలని తెలంగాణ అధికారులు కోరినట్లు తెలిసింది.

తెలంగాణ ప్రతిపాదన లను ఆ రాష్ట్ర అధికారులు స్వీకరించి, వాటిని పరిశీలించిన అనంతరం నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. బరాజ్ ఎత్తుపై ఇరు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం సాధించేందుకు తదుపరి దశ లో రెండు వారాల తర్వాత మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

బరాజ్ ఎత్తుపై తదుపరి భేటీలో స్పష్టత

తుమ్మిడిహట్టి వద్ద బరాజ్ ఎత్తుపై తదుపరి సమావేశంలో మరింత స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీడబ్ల్యూసీ సమావే శంలో తుమ్మడిహట్టి ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలు సానుకూలంగా జరిగాయని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

కాగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు అందించే తుమ్మడి హెట్టి ప్రాజెక్టును పునరుద్ధరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులతోపాటు కేంద్ర జలశక్తి శాఖ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లడంతో సీడబ్ల్యూసీ తాజా గా చర్చలకు శ్రీకారం చుట్టింది.

సమాచార, పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకుడిగా డి.ఎస్. జగన్

మొదటి పేజీ తరువాయి...

మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని సూచించారు. అనంతరం సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డా. జి. ముకుందరెడ్డిని కూడా జగన్ మర్యాదపూర్వకంగా కలిశారు. స్పెషల్ కమిషనర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సమన్వయంతో పనిచేస్తా

అదనపు సంచాలకుడిగా బాధ్యతలు స్వీకరించిన డి.ఎస్. జగన్ మాట్లాడుతూ.. తనపై ప్రభుత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు విస్తృతంగా చేరవేయడంలో శాఖ అధికారులు, సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది డి.ఎస్. జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీ ల్యాడ్స్ నిధులపై

అసత్య ప్రచారం చేయొద్దు

– కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్: ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ విడుదల చేసిన నివేదికపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులను వినియోగించుకోవడంలో పార్లమెంట్ సభ్యులు పూర్తిగా వెనుకబడ్డారన్న ఆ సంస్థ నివేదిక సత్యదూరమని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ కింద పంపిన ప్రతిపాదనలకు సంబంధించి పనుల పురోగతి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని పేర్కొన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీ ల్యాడ్స్ కింద రూ.17.50 కోట్లు కేటాయించగా.. అందులో ఇప్పటికే రూ.16.47 కోట్లు వినియోగించామని ఆయన స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా బండి సంజయ్ మీడియాకు వివరించారు. 'కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి గత మూడేళ్లలో కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్ల నిర్మాణాల కోసం స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు 627 ప్రతిపాదనలు కలెక్టర్‌కు పంపాం. ఇందులో కరీంనగర్ జిల్లా నుంచి 313, హన్మకొండ నుంచి 39, జగిత్యాల నుంచి 45, రాజన్న సిరిసిల్ల నుంచి 151, సిద్దిపేట నుంచి 79 పనులకు సంబంధించిన ప్రతిపాదనలున్నాయి. వీటిలో 82.29 శాతం పనులకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆమోదం తెలిపారు. మిగిలిన పనుల మంజూరు అంశం ప్రాసెస్‌లో ఉంది. మొత్తంగా కేంద్రం కేటాయించిన రూ.17.5 కోట్లలో 94.1 శాతం మేరకు అంటే రూ.16.47 కోట్ల నిధులకు సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి' అని కేంద్ర మంత్రి వివరించారు. ఇందులో 16వ లోక్‌సభ సభ్యుడిగా కొనసాగిన బోయినపల్లి వినోద్ కుమార్ తన ఐదేళ్ల కాలంలో వినియోగించని రూ.2.5 కోట్లను సైతం తాను ఖర్చు చేసినట్లు బండి సంజయ్ తెలిపారు. వాస్తవానికి స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధించి కేంద్రం ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులు సరిపోవడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా నిధులను ఏటా పెంచాలని కోరుతూ ఇప్పటికే ఎంపీల నుంచి కేంద్రానికి అనేక విజ్ఞప్తులు వెళ్తున్నాయని తెలిపారు. అయినప్పటికీ ఎంపీ ల్యాడ్స్ నిధులే ఖర్చు చేయడం లేదంటూ ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ ప్రచారం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల కేటాయింపు, ఎంపీల ప్రతిపాదనలు, జిల్లా కలెక్టర్ల ఆమోదం, వివిధ శాఖల అధికారుల కార్యాచరణ, అమలు, పనుల పూర్తి వరకు అనేక దశలు ఉన్నాయని తెలిపారు. ఇవేవీ పట్టించుకోకుండా ఏకపక్షంగా పార్లమెంట్ సభ్యులు ఎంపీ ల్యాడ్స్ నిధులనే వినియోగించుకోవడం లేదని ఆరోపణ చేయడమంటే బట్ట కాల్చి మీద వేయడమేనని మండిపడ్డారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో 7 నెలల సమయం ఉన్నప్పటికీ తన వద్ద ఎంపీ ల్యాడ్స్ నిధులే మిగలలేదని, ఆ నిధులకు సంబంధించిన ప్రతిపాదనలన్నీ ఎప్పుడో సంబంధిత జిల్లాల కలెక్టర్లకు పంపామని వివరించారు.

స్థానిక సమస్యల పరిష్కారం కోసం తన వద్దకు వచ్చే ప్రజల విజ్ఞప్తులను పరిష్కరించేందుకు అవసరమైన నిధుల కోసం సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ఫండ్స్‌ను కూడా సేకరిస్తున్నామనే విషయాన్ని ఆ సంస్థ గుర్తుంచుకోవాలన్నారు. ఇకనైనా ఎంపీ ల్యాడ్స్ నిధులకు సంబంధించి నగదు కేటాయింపు, ఎంపీల ప్రతిపాదనలు, జిల్లా కలెక్టర్ల ఆమోదం, వివిధ శాఖల అధికారుల కార్యాచరణ, అమలు, పనుల పూర్తి వరకు దశలవారీగా వాస్తవాలను ఆ సంస్థ పరిగణనలోకి తీసుకుని, వాటిని ప్రజల ముందు ఉంచాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు.



రాహుల్ గాంధీపై ఆ కేసు నమోదు..

కేంద్రంపై మంత్రి జూపల్లి ధ్వజం

నాగర్ కర్నూల్ జిల్లా, సెప్టెంబర్ 1 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయించడం కేంద్ర ప్రభుత్వ దుశ్చర్య అని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మత రాజకీయాలకు తెర లేపారని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి అవకాశాలు వచ్చిన సోనియాగాంధీ కుటుంబం తీసుకోలేదని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టినందుకు.. నిరసనగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం అంబేడ్కర్ చౌరస్తా వద్ద గంటసేపు రోడ్డుపై బైఠాయించి మంత్రి జూపల్లి కృష్ణారావు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర నిర్వహించి దేశ ప్రజలను చైతన్యం చేశారని మంత్రి జూపల్లి ప్రస్తావించారు. అలాంటి కుటుంబంపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయడం దుశ్చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. ఉత్తరప్రదేశ్‌లోని అల్లి హల్ద్వానిలోని ర్యాలీ వేదికను ఎక్కారని.. శుద్ధి చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా.. ఆ విషయాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడమేంటని ప్రశ్నించారు. 'మోదీ హటావో దేశ్‌కి బచావో.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

సీపీఎస్ ను రద్దుచేసి, ఓపిఎస్ ను అమలు చేయాలి

రుద్రంగి, సెప్టెంబర్ 01,(ప్రజాకలం ప్రతినిధి):సీపీఎస్ ను రద్దుచేసి, ఓపిఎస్ ను అమలు చేసి ఉద్యోగ జేఏసీ ఆదేశాలను నెరవేర్చాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఉద్యోగ సంఘాలు పలుమార్లు ఆందోళనలు చేసినప్పటికిని ప్రభుత్వంలో ఎలాంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఇప్పటికైన పునరాలోచించి సీపీఎస్ విదానాన్ని రద్దు చేసి ఓపీఎస్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన

పారదర్శకంగా పరిశీలన పూర్తి చేయాలి – అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 1(ప్రజా కలం) జగిత్యాల మండలం మోతె గ్రామంలో ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) కింద వచ్చిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మోతె గ్రామంలో ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి అందిన దరఖాస్తుల్లో పేర్కొన్న వివరాలను సంబంధిత స్థలాల్లో పరిశీలించారు. దరఖాస్తుదారులు సమర్పించిన వివరాలు, స్థల పరిస్థితి, లేఅవుట్‌కు సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనను ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో వాస్తవ పరిస్థితులను పూర్తిగా నమోదు చేసి, అర్హత కలిగిన దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి, క్షేత్రస్థాయి పరిశీలనకు సంబంధించిన వివరాలను టీపీఓ శ్రీనివాస్, ఎంపీఓ వాసవి తదితర అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీఓ శ్రీనివాస్, ఎంపీఓ వాసవి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భర్తీపూర్ గ్రామంలో ఇందిరమ్మ

ఇళ్ల లబ్ధిదారుల అర్హతల పరిశీలన

– వ్యవసాయ మండల అధికారి రాజ్ కుమార్

ఇబ్రహీంపట్నంసెప్టెంబర్ 01 (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలోని భర్తీపూర్ గ్రామంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల అర్హతలను మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ వివరాలు, నివాస పరిస్థితులు, ఇంటి స్థితిగతులు తదితర అంశాలను పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హతలను పరిశీలించినట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హతల పరిశీలన ప్రక్రియలో లబ్ధిదారులు అధికారులకు అవసరమైన వివరాలు, పత్రాలను అందించి సహకరించాలని కోరారు.

క్యాన్సర్‌పై అప్రమత్తత అవసరం

– ముందస్తు పరీక్షలతో వ్యాధిని గుర్తించడం ఉత్తమం

– జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 1(ప్రజా కలం): రోజురోజుకూ క్యాన్సర్ వ్యాధి తీవ్ర రూపం దాలుస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది చాప కిషోర్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జడ్జి మాధవి మాట్లాడుతూ క్యాన్సర్‌తో న్యాయవాది మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాన్సర్ వచ్చిన తర్వాత పోరాటం చేయడం కంటే, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఇలాంటి విషాదకర పరిస్థితులను నివారించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముందస్తుగా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం ఉత్తమమని సూచించారు. అనంతరం న్యాయవాదులు రెండు నిమిషాలు మౌనం పాటించి కిషోర్‌కు నివాళులు అర్పించారు. న్యాయవాది చాప కిషోర్ మృతికి సంతాప సూచకంగా సోమవారం, మంగళవారం న్యాయవాదులు విధులకు దూరంగా ఉన్నారు. కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి దయ్యా రాజారాం, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్ తోపాటు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ప్రతి ఉద్యోగికీ సహజమే

– రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 1 (ప్రజాకలం)

పదవీ విరమణ ప్రతి ఉద్యోగికీ సహజమే అని, కానీ ఉద్యోగ జీవితంలో చేసిన సేవలు, కర్తవ్యనిబద్ధత, అంకితభావం ఎప్పటికీ గుర్తుండిపోతాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం మెట్పల్లి లోని ఎస్ఆర్ గార్డెన్ లో పంచాయతీరాజ్ డీఈ గా పదవీ విరమణ పొందుతున్న గులాం అహ్మద్ అన్వర్ పదవి విరమణ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా గులాం అహ్మద్ అన్వర్ అధికారిగ చేసిన సేవలను కొనియాడారు గతంలో స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బుగ్గారం కోరుట్ల మెట్పల్లి మండలాల్లో ఆయన అందించిన సేవలు మరువలేనివని ప్రస్తుత రోజుల్లో అధికారులపై వారి ఇండ్లపై ఏసీబీ దాడులు జరుపుతూ అవినీతి అధికారులుగా మచ్చ వేసుకుంటున్నా గులాం అహ్మద్ అన్వర్ మచ్చలేని అధికారిగా అంచలంచేలుగా ఎదుగుతూ మంగళవారం డిఈ గా పదవీ విరమణ పొందడం

జరిగిందని పంచాయతీరాజ్ శాఖలో పని చేయడం అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా సమాజ సేవ చేసే గొప్ప బాధ్యత అన్నారు ఉద్యోగ జీవితమంతా బాధ్యత తొ శ్రమించిన అధికారి సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొనియాడారు ఉద్యోగ విరమణ అనేది సేవలకు ముగింపు మాత్రమేనని జీవితంలో కొత్త అధ్యయనానికి నాంది అని అన్నారు పదవి విరమణ పొందుతున్న అధికారులు తమ అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కుటుంబ సభ్యులతో ఆనందంగా ఆరోగ్యంగా జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

– ఏఐఎఫ్‌బీ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్

పెద్దపల్లి:సెప్టెంబర్ 91:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏఐఎఫ్‌బీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తూ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా ఇచ్చిన ప్రధాన హామీలు అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ప్రతినెలా రూ. 2,500 ఆర్థిక సాయం, రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్ అందజేయాలని డిమాండ్ చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, గీత కార్మికులు తదితరుల పెన్షన్ల పెంపును తక్షణమే అమలు చేయాలన్నారు. రైతులకు సంబంధించిన రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. పట్టణ ప్రాంతాలలో జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న హామీ ప్రకారం ఏటా రూ. 12 వేల ఆర్థిక సాయాన్ని తక్షణమే ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం సామాన్య ప్రజలే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ఉద్యోగులకు ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న కరవు భత్యాలను వెంటనే విడుదల చేయాలని, అలాగే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైతే పెద్దపల్లిలో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుక్క అశోక్, నూనె వెంకటేశ్, మహరాజ్, షఫీ, కుక్క చరణ్, ఒడ్డపల్లి తిరుమల్ తదితరులతో పాటు ఆటో డ్రైవర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న కాంగ్రెస్

– కాంగ్రెస్ జెండాలు దహనం చేసి బీజేవైఎం నిరసన

పెద్దపల్లి, సెప్టెంబర్ 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాలను దహనం చేసి, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ, బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజాస్వామ్య విలువలను, ప్రతిపక్షాల హక్కులను పూర్తిగా కాలరాస్తోందని మండిపడ్డారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే కాంగ్రెస్ నాయకులు ఇలాంటి భీకర దాడులకు దిగుతున్నారని, ఇలాంటి చర్యలతో బీజేపీ శ్రేణులను భయపెట్టలేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపులో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల విద్యా

భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వం రాజకీయ కక్షలకు పోకుండా, బీజేపీ కార్యాలయంపై దాడి చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ పెంజర్ల రాకేష్, బీజేపీ మండల అధ్యక్షులు, సర్పంచ్ వేల్పుల రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రేండ్ల వేణు, బీజేవైఎం నాయకులు ఎర్రోళ్ళ శ్రీకాంత్, కూసనపల్లి మధుకర్, భగవత్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి ఉమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సురేందర్, నాయకులు పోగుల రాజు, సిలివేరి మహేష్, కుక్క అంజి, ముక్కెర కుమార్, వెలిచల నితిన్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగుల హక్కు

– నల్లబ్యాడ్జీలతో రొంపికుంట ఉపాధ్యాయుల నిరసన

పెద్దపల్లి, సెప్టెంబర్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పరిగణిస్తూ, ప్రభుత్వ ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత కల్పించే పాత పెన్షన్ విధానంను వెంటనే పునరుద్ధరించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలంలోని రొంపికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సంతోష్ కుమార్ మాట్లాడుతూ సీపీఎస్ విధానం ఉద్యోగుల కుటుంబాలకు శాపంగా మారిందని, పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రత కల్పించే ఓపీఎస్‌ను మాత్రమే ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పెన్షన్ భిక్ష కాదు, ఉద్యోగుల హక్కు అని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ లే కాకుండా, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ నివేదికను తక్షణమే ప్రకటించాలని, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆరు డిఏ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ రొంపికుంట ప్రధాన ఉపాధ్యాయురాలు నిర్మల జ్యోతి తోపాటు ఉపాధ్యాయులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

గ్రోమోర్సెంటర్‌లో పురుగు మందుల దుకాణం తనిఖీ

– మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 01 (ప్రజా కలం ప్రతినిధి)

ఇబ్రహీంపట్నం మండలంలోని మన గ్రోమోర్ సెంటర్ పురుగుమందుల దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని పురుగుమందుల స్టాక్, విక్రయ రికార్డులు, బిల్లులు, లైసెన్స్ మరియు ఇతర సంబంధిత రికార్డులను పరిశీలించారు. అనంతరం నాణ్యత నిర్ధారణ కోసం 3 పురుగుమందుల నమూనాలను సేకరించి (డ్రాన్) ప్రయోగశాల పరీక్షలకు పంపేందుకు చర్యలు చేపట్టారు. రైతులకు నాణ్యమైన పురుగుమందులు మాత్రమే విక్రయించాలని, పురుగుమందుల విక్రయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు మరియు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు. రైతులు పురుగుమందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, లేబుల్‌పై సూచించిన విధంగా మాత్రమే పురుగుమందులను వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు.

ఉద్యోగ విరమణ సన్మానోత్సవ సభలో

పాల్గొన్న ఏయంసి చైర్మన్ కూన గోవర్ధన్

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 1(ప్రజా కలం)

వెంపేటలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన మెట్‌పల్లి పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ–ఎఫ్ఏసీ) గులాం అహ్మద్ అన్వర్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ సభకు మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ కూన గోవర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన గులాం అహ్మద్ అన్వర్‌ను కూన గోవర్ధన్ శాలువాతో సత్కరించి, ఆయన అందించిన సేవలను అభినందించారు. పదవీ విరమణ అనంతరం ఆయన కుటుంబంతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబుద్దీన్ పాషా, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎండీ జాఫర్, కూన సాయితేజ, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

నాన్నకు ప్రేమతో.. పుట్టినరోజు సందర్భంగా రక్తదానం

– అత్యవసర సమయంలో రక్తదానం చేసిన మార్గం శివకుమార్

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 1(ప్రజా కలం): మెట్‌పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మార్గం గంగాధర్ పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు మార్గం శివకుమార్ మానవతా దృక్పథంతో అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. మెట్‌పల్లి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గంగామణి అనే మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం ఏర్పడింది. దీంతో రక్తదాత కోసం పేషెంట్ కుటుంబ సభ్యులు రక్తదాతల అనుసంధానకర్తలు ఉదయ్ కుమార్, పవన్ కుమార్‌లను సంప్రదించారు. వారి ద్వారా యాక్టివ్ బ్లడ్ డోనర్ మార్గం శివకుమార్‌ను సంప్రదించగా, విషయం తెలుసుకున్న శివకుమార్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తన తండ్రి మార్గం గంగాధర్ పుట్టినరోజు రోజున అత్యవసర సమయంలో రక్తదానం చేసే అవకాశం రావడం ఆనందంగా ఉందని, తన రక్తదానం ద్వారా పరోక్షంగా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం కలగడం సంతోషంగా ఉందని తెలిపారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన మార్గం శివకుమార్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధానకర్తలు ఉదయ్ కుమార్, పవన్ కుమార్, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సిపిఎస్ రద్దుకై ఉపాధ్యాయుల నిరసన

ఎండపల్లి, సెప్టెంబర్ 01 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం రోజున సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని డిమాండ్ చేస్తూ ఎండపల్లి మండలం గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు.

మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నినా దాలతో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగ, ఉపా ధ్యాయులకు సామాజిక భద్రత కరువైందని, వెంటనే ప్రభుత్వం స్పందించి సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునీందర్, ఉపాధ్యా యులు నరసింహ చారి, రాజ్యలక్ష్మి, శనిగరపు రవి, శ్రీనివాస్ రెడ్డి, గాలేటి శ్రీనివాస్, సరస్వతి, శారద, రమేష్, సరళత, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కలం
బుధవారం, సెప్టెంబర్ 2, 2026

ఒకే ప్రపంచం - ఒకే మానవత్వం

అమెరికా పర్యటనలో ఉన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూయార్క్‌లో జరిగిన మల్టీ-ఫెయిత్ డైలాగ్‌లో హిందూ-ముస్లిం సంబంధాలు, హిందుత్వ భావనపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. భారత్‌లో ముస్లింలు ఉండకూడదని ఏ హిందువు భావించినా.. అతను హిందువుగా మిగలడంటూ పేర్కొన్నారు.. అమెరికాలోని న్యూయార్క్‌లో గల ప్రతిష్టాత్మక మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో 'అమెరికన్ హిందూస్ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్' ఆధ్వర్యంలో ఆగస్టు 29న విశ్వ ఏకత్వ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్సంఘచాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ కీలక ప్రసంగం చేశారు.నం అమెరికా గురించి మాట్లాడేటప్పుడు 'బహుళత్వం అనే పదాన్ని ఎక్కువగా వింటాం. కానీ, భారత్ గురించి చర్చించేటప్పుడు 'భిన్నత్వంలో ఏకత్వం' అనే పదం గుర్తుకువస్తుంది. భారత్‌ను ఒక భౌగోళిక ప్రాంతంగా మాత్రమే చూడలేం. ఈ భిన్నత్వం, ఐక్యత రెండూ భారతీయ డిఎన్ఏలోనే భాగమయ్యాయి. ఈ విశ్వంలో ప్రతి దేశానికి ఒక ప్రత్యేకమైన లక్ష్యముంటుంది'' అని పేర్కొన్నారు.స్వామి వివేకానంద మాటలను గుర్తుచేస్తూ.. జగత్తుకు ఐక్యతా సందేశాన్ని అందించడం, ఆ సూత్రాన్ని ప్రపంచానికి చాటిచెప్పడమే భారత్ అసలు లక్ష్యమని ఆయన అన్నారు. "మనమంతా ఒక్కటే. వైవిధ్యం అనేది మన ఏకత్వానికి ఒక అలంకారం వంటిది. అందుకే వైవిధ్యాన్ని గౌరవించాలి, అంగీకరించాలి, జరుపుకోవాలి" అని పిలుపునిచ్చారు.రాక్షస ప్రవృత్తిమా మాట వింటేనే రక్షణ కల్పిస్తాం'' అని షరతులు విధించే ధోరణి. సంస్కృతంలో రక్షణను 'రక్ష' అంటారు. తమను లొంగదీసుకునే వారిని మాత్రమే రక్షించేవారు రాక్షసులు.ధర్మం అభిప్రాయాలు, ఉపయోగాలతో సంబంధం లేకుండా అందరినీ మానవులుగా చూస్తూ, సోదరభావంతో మెలగడమే నిజమైన మానవత్వం.అంతర్గతంగా ఉన్న ఏకత్వ భావనే ధర్మమని, అది అందరినీ ఏకం చేస్తుందే తప్ప విడదీయదని మోహన్ భగవత్ అన్నారు.ప్రకృతి మరియు సమాజం పట్ల మన బాధ్యతలను గుర్తుచేస్తూ.. "మనం తినే ఆహారం రైతుల శ్రమ వల్ల, వేసుకునే బట్టలు కార్మికుల కష్టం వల్ల వస్తున్నాయి. సమాజంలో ప్రతి ఒక్కరికీ మనం రుణపడి ఉన్నాం. అందుకే తిరిగి సమాజానికి సేవ చేయడం మన బాధ్యత" అని చెప్పారు. ప్రపంచంలో స్థిరపడిన భారతీయులు తమ కర్మభూమి పట్ల విధేయతతో ఉంటూనే, జన్మభూమి విలువలను పాటించాలని ఆకాంక్షించారు.మోహన్ భాగవత్ ప్రసంగానికి ముందు, ప్రపంచవ్యాప్తంగా 30 దేశాల నుండి విచ్చేసిన 180 మంది మత నాయకులు ఒక ప్రతిజ్ఞను స్వీకరించారు. 'వన్ వరల్డ్ - వన్ హ్యూమానిటీ' (ఒకే ప్రపంచం - ఒకే మానవత్వం) పేరిట 5 సూత్రాల కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. మతం పేరుతో ద్వేషం, హింసను ప్రేరేపించడాన్ని ప్రపంచ మత నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. అంతర్జాతీయ సదస్సులో 39 రాష్ట్రాలు, 850 అమెరికన్ నగరాలు, 29 దేశాలకు చెందిన దాదాపు 6,000 మంది ప్రతినిధులు, 250 ఆధ్యాత్మిక-సామాజిక సంస్థలు భాగస్వామ్యమయ్యాయి.భాగవత్ అన్నారుకొంతమంది ముస్లింలు నాతో మాట్లాడుతూ ఆరెస్సెస్ అంటున్న హిందూ దేశం అంటే ఏంటి? ముస్లింలను దేశం నుంచి తరిమేయడమేనా అని అడిగారు. దానికి నేను 'అలా చేయడం హిందూత్వ కాదు. భారత్‌లో ముస్లింలు ఉండకూడదని ఎవరైనా హిందువు భావిస్తే అతను హిందువు కాదని చెప్పాను" అని ఆయన వివరించారు."మనం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అని చెప్పినప్పుడు అందరికీ బహుళత్వం గుర్తుకొస్తుంది. అలాగే భారత్ అని చెప్పినప్పుడు భిన్నత్వంలో ఏకత్వం గుర్తుకొస్తుంది" అని భాగవత్ తన ప్రసంగంలో చెప్పారు.అన్ని మతాలు అంతిమంగా దైవాన్వేషణకే దారితీస్తాయని హిందూ సంప్రదాయం చెబుతోందని భాగవత్ అన్నారు. ఇతరచోట్ల రక్షణ లభించని వివిధ మతాల ప్రజలకు భారతదేశం ఎప్పటి నుంచో ఆశ్రయం కల్పిస్తోందని ఆయన చెప్పారు.అయితే, వర్గాల మధ్య ఉద్రిక్తతలు ఏర్పడటంలో గతం'వారసత్వం' పాత్ర పోషించిందని ఆయన అన్నారు.భిన్నత్వం ఉన్నప్పటికీ అందరిలో ఒక మౌలికమైన ఐక్యత ఉందనే భావనను సమాజానికి తెలియజేయడం ఆర్ఎస్ఎస్ బాధ్యత అని ఆయన అన్నారు.''మనం విధానాలను ప్రభావితం చేయాలనుకుంటున్నాం. యుద్ధాలను ఆపాలనుకుంటున్నాం. అందుకే మనం రాజకీయాలను ప్రభావితం చేయాలనుకుంటున్నాం. కానీ మనం రాజకీయాలు చేయలేం. రాజకీయాలు స్వార్థపు ఆటగా మారాయి. 'నేను నాది' ఉన్నచోట పరిష్కారం లేదు. 'మనం మనది' అనుకుంటేనే పరిష్కారం సాధ్యం" అని భాగవత్ చెప్పారు.హరియాణా గగనతలంపై 1996లో సౌదీ ఎయిర్‌లైన్స్ విమానం, కజకిస్తాన్ ఎయిర్‌లైన్స్ విమానం ఢీకొన్న ఘటనను భాగవత్ గుర్తుచేసుకున్నారు. ఆ ప్రమాద స్థలానికి మొదటగా చేరుకున్న వారిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కూడా ఉన్నారని, గాయపడిన వారికి వారు సాయం చేశారని చెప్పారు."అతను ముస్లిం అని మేం అనుకోలేదు. మేం రాజకీయాల్లో ఉండిఉంటే, బహుశా ఇది చేయలేకపోయేవాళ్లం" అని ఆయన అన్నారు."తప్పుడు కథనాల వల్ల అపోహలు ఏర్పడతాయి. కానీ మీరు మా మధ్యకు వచ్చి మమ్మల్ని దగ్గరగా చూస్తే, ఈ అపోహలన్నీ ఒక్క రోజులోనే తొలగిపోతాయి" అని భాగవత్ చెప్పారు.ఈ సమావేశానికి నైజీరియాలోని ప్రముఖ క్యాథలిక్ మతగురువు 1994 నుండి 2019 వరకు అబుజా ఆర్చ్‌బిషప్‌గా పనిచేసిన కార్డినల్ జాన్ ఒలోరున్‌ఫెమి ఒనైయెకాన్ కూడా హాజరయ్యారు.గతపు 'వారసత్వం' గురించి ప్రస్తావించిన ఒనైయెకాన్, ఆఫ్రికాలో మతపరమైన సంఘర్షణలకు గల కారణాలలో ఒకటి మతమార్పిడి, ఆధిపత్యం కోసం ఇస్లాం - క్రైస్తవ మతాల మధ్య జరిగిన చారిత్రక పోటీ అని అన్నారు.మనం గత వారసత్వాన్ని మోస్తున్నాము. దానిని వదిలేయాలి" అని ఆయన చెప్పారు.ఆఫ్రికాలో రెండు మతాలు విస్తరిస్తున్నప్పుడు తన కుటుంబంలో కొందరు క్రైస్తవులుగా మరికొందరు ముస్లింలుగా మారారని ఆయన గుర్తు చేశారు."మతమార్పిడి, ఆధిపత్యం కోసం ఇస్లాం, క్రైస్తవ మతాలు ఆఫ్రికాలోకి పోటీగా వచ్చాయి. ఆ వైరం ఇంకా ముగియలేదు" ఒనైయెకాన్ అన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు సంక్షేమ పథకాలను

సకాలంలో అమలు చేయాలి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య - ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి సబ్ ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలి

అట్రాసిటీ బాధితులకు సత్వర పరిహారం, ఉద్యోగాలు అందేలా చర్యలు -ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను నియామకాలు, పదోన్నతుల్లో తప్పనిసరిగా అమలు చేయాలి

ఎస్సీ ప్రాంతాలకు 15 శాతం, ఎస్టీ ప్రాంతాలకు 10 శాతం నిధుల కేటాయింపు - అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో శిక్షల శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలి - ఎస్సీ, ఎస్టీ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 1 (ప్రజాకలం)

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయం తో పనిచేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.మంగళవారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లతతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు,బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు, అంతర్ కుల వివాహ ప్రోత్సాహకాలు, పీఎం అజయ్ పథకం, అట్రాసిటీ చట్టంపై అవగాహన కార్యక్రమాలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, మున్సిపల్ కార్మికులకు బీమా, 2బీహెచ్‌కే ఇళ్లు, పీఎం విశ్వకర్మ, అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీలు, ఎస్సీ, ఎస్టీ పంచాయతీల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత సమయంలో ఎలాంటి జాప్యం లేకుండా జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్, కులాంతర వివాహ ప్రోత్సాహక పథకాలకు సంబంధించిన పెండింగ్ నిధులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ఎంత పరిహారం అందించారు, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు అనే వివరాలతో సమగ్ర నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్లలో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల వివరాలు సమర్పించాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన వివరాలను ప్రత్యేకంగా సమర్పించాలని కమిషన్ చైర్మన్ సూచించారు. ఎస్.డీ.ఎఫ్., సీ.డీ.పీ., ఎం.పీ. ల్యాడ్స్ నిధులు మంజూరు చేసే సమయంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలు, గ్రామాలకు అవసరమైన నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎస్సీ ప్రాంతాల అభివృద్ధికి 15 శాతం, ఎస్టీ ప్రాంతాల అభివృద్ధికి 10 శాతం నిధులు కేటాయించేలా చూడాలని తెలిపారు. కేటాయించిన నిధులతో పనులు సక్రమంగా చేపట్టకపోతే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రూ.2,500 కోట్ల సబ్‌ప్లాన్ నిధులను సద్వినియోగం చేయాలన్నారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న సుమారు రూ.2,500 కోట్ల సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మంచి రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ నిధులతో చేపట్టాల్సిన పనులకు అవసరమైన అంచనాలను ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ ఈఈలు సిద్ధం చేసి సమర్పించాలని, నిధులను సక్రమంగా వినియోగిస్తూ పనులను పూర్తి చేయాలని సూచించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల సమయంలో కూడా రిజర్వేషన్ రోస్టర్‌ను తప్పనిసరిగా పాటించాలని కమిషన్ చైర్మన్ స్పష్టం చేశారు. పదోన్నతుల్లో కూడా రోస్టర్‌ను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.జిల్లాలోని మూడు పట్టణ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల్లో పెద్ద సంఖ్యలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు ఉన్నందున వారికి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తరహాలో రూ.30 లక్షల బీమా కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు కూడా ఎస్.బి. ఐ. బ్యాంక్ ద్వారా బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి అవసరమైన అంచనాలను సిద్ధం చేసి పంపించాలని సూచించారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.అంగన్‌వాడీ భవనాల అనంతరం మహిళా భవనాలు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ భవనాలను కింద, పట్టణ ప్రాంతాల్లో కింద ప్రతిపాదించాలని తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం సొంత భవనంలో నిర్వహించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీకి పాల్పడే వారికి చట్టంపై భయం కలిగేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ అన్నారు. అట్రాసిటీ కేసుల్లో దర్యాప్తు, విచారణను సమర్థవంతంగా నిర్వహించి శిక్షల శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మండల కేంద్రాల్లో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, తహసీల్దార్లు, ఎస్ఐలు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. ఎక్కువ సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా కేంద్ర ప్రదేశాల్లో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలను రెవెన్యూ శాఖ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీ హత్య, అత్యాచార కేసుల్లో బాధిత కుటుంబాలకు 2బీహెచ్‌కే ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ సూచించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే ఈ విధానం అమలు చేస్తున్నామని, దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో ఈ తరహా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లత మాట్లాడుతూ జిల్లాలో 85 కులాంతర వివాహ ప్రోత్సాహక దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌కు సంబంధించి సుమారు రూ.2.42 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితుల్లో ఐదుగురికి శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు.వారం రోజుల క్రితం 185 మంది బాధితులకు రూ.1.06 కోట్లకు పైగా పరిహారం విడుదలైందని, ఆ మొత్తం వెంటనే వారి ఖాతాల్లో జమ కానుందని తెలిపారు. మరో 91 మంది బాధితులకు రూ.69.45 లక్షల పరిహారం పెండింగ్‌లో ఉందని, ఉన్నతాధికారుల సమాచారం మేరకు వారంలోగా విడుదల కానుందని వివరించారు.పీఎం అజయ్ పథకం కింద 144 యూనిట్లు గ్రౌండింగ్ కాగా, మరో 30 యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద 317 యూనిట్ల లక్ష్యానికి గాను 219 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వివరించారు.గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో జగిత్యాల జిల్లా రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచినట్లు అధికారులు తెలిపారు.అదనపు ఎస్పీ చేతన్ నితిన్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 973 ఎస్సీ, 138 ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో 870 కేసుల్లో ట్రూ ఎఫ్ఐఆర్ ఫైనలైజ్ కాగా, 787 కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేసినట్లు వివరించారు. 295 కేసుల్లో నిందితులు నిర్దోషులుగా విడుదలైనట్లు తెలిపారు.ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశాన్ని అధికారులు ప్రాధాన్యతతో తీసుకొని, పథకాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మి నారాయణ, ప్రవీణ్, ఆర్డీవోలు, డిఎస్పీలు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, సంబంధిత అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగ నిరసన

- పెన్షన్ విద్రోహ దినంతో మార్మోగిన పెద్దపల్లి కలెక్టరేట్

పెద్దపల్లి,సెప్టెంబర్ 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేసి,పీఆర్సీని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ నాయకులు డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వందలాది మంది ఉద్యోగులు నల్ల దుస్తులు,నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ జిల్లా ఛైర్మన్ బొంకూరి శంకర్,కన్వీనర్ తూము రవీందర్ మాట్లాడుతూ దశాబ్దాల పాటు ప్రభుత్వానికి సేవ చేసిన ఉద్యోగులకు భద్రత కరువైందని,కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం ఉద్యోగుల భవిష్యత్తును తీవ్రమైన అనిశ్చితిలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ నాయకులకు మాత్రం అన్ని సౌకర్యాలు,పెన్షన్లు ఉంటున్నాయని,జీవితకాలం సేవ చేసిన ఉద్యోగులకు పెన్షన్ లేకపోవడం దారుణమని మండిపడ్డారు.టీజిఓ జిల్లా కార్యదర్శి గండు సురేష్,టిఎన్జీఓ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ సీపీఎస్ రద్దుతో పాటు పెండింగ్‌లో ఉన్న డీఏల విడుదల,పీఆర్సీ అమలుపై ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే, సెప్టెంబర్ 10న తలపెట్టిన చలో హైదరాబాద్ మహాధర్నాను మరింత ఉధృతం చేసి చరిత్రాత్మక విజయం సాధిస్తామని హెచ్చరించారు.జిల్లాలోని 206 సంఘాలు,ప్రతి మండలం, ప్రతి కార్యాలయం నుండి ఉద్యోగులు స్వచ్ఛందంగా తరలివచ్చి ఐక్యతను చాటారని కొనియాడారు.ఈ నిరసన కార్యక్రమంలో టీఎన్జీఓ, టీజీఓ,యూటీఎఫ్, ఇంజనీరింగ్ అసోసియేషన్,ట్రెజరీ, మెడికల్,వెటరినరీ సహా వివిధ ఉద్యోగ సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు,నాయకులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షూల పంపిణీ

- గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో

ఎండపల్లి, సెప్టెంబర్ 01 : (ప్రజా కలం ప్రతినిధి) మండలం లోని గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 200 మంది విద్యార్థులకు ప్రభుత్వ నుంచి మంజూరు అయిన షూ లను గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల లో చదవాలంటేనే లక్షల రూపాయలు ఫీజులు అవుతున్నాయి, ప్రైవేట్ స్కూల్ కి వెళ్ళాలంటే వేయిల రూపాయల బస్ ఖర్చు అవుతుంది, యూని ఫామ్, బుక్స్ కి షూ లకు వేయిల రూపాయలు అవుతున్నాయని గ్రామ సర్పంచ్ అన్నారు. ఆదే మన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని ఉచితంగా మన రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనుగుర్తి మునిందర్, ఉపసర్పంచ్ అరిగేల జయవ్వ రవి, పాఠశాల ఛైర్మన్ పోడేటి భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజా కష్టాలు

సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు బీఆర్ఎస్ నిరసన దీక్షలు -మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి:సెప్టెంబర్ 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించడాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 2న పెద్దపల్లి అంబేద్కర్ చౌరస్తా బస్టాండ్ వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు.మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కాలం గడుస్తున్నప్పటికీ,ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను,సంక్షేమ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు.పార్టీ అధినేత పిలుపు మేరకు ఈ నెల 2 నుంచి 8 వరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలు మరియు గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు,అవినీతి అక్రమాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతులు, మహిళలు,యువకులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్,పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్,6వ వార్డు కౌన్సిలర్ రవీందర్-సుజాత,నాయకులు బొడ్డువల్లి రమేష్,సతీష్,శ్రీనివాస్,శ్రీధర్ తోపాటు పలువురు మాజీ ఎంపీటీసీలు,మాజీ జడ్పీటీసీలు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రీ-సర్వేను నిలిపివేయాలని రాఘవపేటలో ఆందోళన

మల్లాపూర్ సెప్టెంబర్ 01 (ప్రజా కలం ప్రతినిధి)

నడికుడ గ్రామ సరిహద్దులోని ప్రభుత్వ పరంపోగు భూమి రీ-సర్వేను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నడికుడ, రాఘవపేట గ్రామాల ప్రజలు మంగళవారం రాఘవపేట సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించింది. ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్నారంటూ స్థానికులు ఆరోపిస్తూ, రీ-సర్వేను నిలిపివేయాలని గతంలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అయితే మంగళవారం సర్వేయర్లు రీ-సర్వేకు రావడంతో ప్రజలు అడ్డుకున్నారు. దీంతో అధికారులు, ప్రజల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న ఆర్డీవో నరసింహారావు,ఎమ్మార్వో రాంచందర్,ఎస్సై అనిల్ అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

సీపీఎస్ రద్దు చేయాలని అధ్యాపకుల నిరసన

మల్లాపూర్, సెప్టెంబర్ 1 (ప్రజా కలం ప్రతినిధి) సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న 2వ పీఆర్సీ, 6 డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మంగళవారం నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి 'సీపీఎస్ విద్రోహ దినం' పాటించారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్-711 రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంచర్ల రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో టిజిఎల్ఏ -711 జిల్లా ఉపాధ్యక్షులు ఏ. శ్రీనివాస్, ఏ. నరేష్, కార్యదర్శి పి. మహేష్‌తో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 6 మేకలు మృతి

ఎండపల్లి, సెప్టెంబర్ 01 : (ప్రజా కలం ప్రతినిధి)

మండలం లోని గుల్లకోట గ్రామానికి చెందిన అమరగొండ దివాకర్ మేకల షెడ్డు లోని 5 మేకపోతులు 1 మేక మరక మొత్తం 6 మేకలను షెడ్డు చుట్టు ఉన్న జాలిని పైకి లేపి కుక్కలు మేకలపై దాడి చేసి కొరికి చంపాయని అమరగొండ దివాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. దివాకర్ మేకలను ప్రతిరోజు మేకల మేతకు తీసుకువెళ్లి సాయంత్రం తిరిగి మేకల షెడ్డులో మేకలను తోలి ఇంటికి వెళ్ళిపోయారు. ఇంటికి వెళ్లిన క్రమం లో కుక్కలు జాలిని పైకి లేపి మేకల షెడ్డు లోపలకు వెళ్లి మేకలపై దాడి చేసి కొరికి చంపడాన్ని సీసీ కెమెరా ఫుటేజీని సెల్ ఫోన్ లో చూసి లబోదిబోమని వచ్చి చూసేసరికి కుక్కలు పారి పోయినట్లు అమరగొండ దివాకర్ తెలిపారు. ఇంతకు ముందు ఇదే షెడ్డులో 14 మేకలను కొరికి చంపాయని వెటర్నరీ డాక్టర్ సిబ్బందితో వచ్చి మేకలను పంచనామ నిర్వహించి వాటి ఖరీదును అంచనా వేసి ప్రభుత్వ అధికారులకు పంపించారని కానీ ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరి హారం రాలేదని ఇప్పుడు మళ్లీ 6 మేకల పై దాడి చేసి మేకలను కొరికి చంపినట్లు మేకల ఖరీదు దాదాపు నలభై వేల పైచిలుక ఉంటుందని అమరగొండ దివాకర్ తెలిపారు. ఇప్పుడు 6 మేకలు కుక్కల దాడిలో చనిపోయినట్లు ఇప్పుడైనా ప్రభుత్వ పరంగా ఆదుకొని నష్ట పరిహారం ఇప్పించాలని అమరగొండ దివాకర్ వేడుకున్నారు. గుల్లకోట గ్రామ సర్పంచ్, కార్యదర్శి కలిసి గ్రామం లోని ఊర కుక్కలను లేకుండా చేయాలని అమరగొండ దివాకర్ వేడుకున్నారు.

యువభారత్ వాలంటీర్‌గా గజ్జల దేవేందర్

దుగ్గొండి-నల్లబెల్లి మండలాలకు మై భారత్ వాలంటీర్‌గా నియామకం

సెప్టెంబర్ 01 ప్రజాకలం ప్రతినిది: (నర్సంపేట/దుగ్గొండి)దుగ్గొండి మండలానికి చెందిన గజ్జల దేవేందర్ దుగ్గొండి-నల్లబెల్లి మండలాల మేరా యువభారత్ (మై భారత్) వాలంటీర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా యూత్ ఆఫీసర్ సంజీవ్ నియామక పత్రాన్ని దేవేందర్‌కు అందజేశారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు వారిని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం, యువత నైపుణ్యాలను వెలికితీయడం వంటి కార్యక్రమాల్లో వాలంటీర్‌గా దేవేందర్ సేవలందించనున్నారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ తనకు లభించిన ఈ అరుదైన అవకాశాన్ని బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. యువతలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కృషి చేస్తానని, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువతను పెద్దఎత్తున భాగస్వాములను చేస్తానని పేర్కొన్నారు.

4వ బెటాలియన్ లో ఇంటర్-కంపెనీ స్పోర్ట్స్ &గేమ్స్ మీట్ - 2026

మామునూర్ 4వ బెటాలియన్ లో ఇంటర్-బెటాలియన్ స్పోర్ట్స్ మీట్ 2026 మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై,క్రీడా పోటీలను

అధికారికంగా ప్రారంభించారు.బెటాలియన్ సందర్శనలో శ్రీగంధం మొక్క నాటారు.కమాండెంట్ ఎన్.వి.సత్య శ్రీనివాస్ రావు ఎమ్మెల్యే కు శాలువ కప్పి,జ్ఞాపికను బహుకరించారు.ఈ సందర్భంగా బెటాలియన్ అభివృద్ధి, సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన ఎమ్మెల్యే బెటాలియన్ పురోగతికి తన వంతు మద్దతును ప్రకటిస్తూ క్రింది అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.బెటాలియన్ ప్రాంగణంలో నూతనంగా సిమెంట్ రోడ్డు నిర్మాణంపిల్లల వినోదం కోసం అధునాతన చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటునూతనంగా పునరుద్ధరించబడిన టెన్నిస్ కోర్టుకు అధునాతన లైటింగ్ వసతుల ఏర్పాటు చేస్తానని అన్నారు. అనంతరం.. 4వ బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీను మాట్లాడుతూ... బెటాలియన్ అభివృద్ధి మరియు సిబ్బంది సంక్షేమం పట్ల ఆయన చూపిన చొరవ,అందించిన ప్రోత్సాహం,విలువైన హామీలు బెటాలియన్ సిబ్బందిలో ఎంతో ఉత్సాహాన్ని నింపాయనితెలిపారు. ఈ కార్యక్రమం లో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్స్ బాలయ్య, వీరన్న,రాజేందర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ విజయ్,కార్తీక్,రవి,సర్వర్, వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్, రాంప్రసాద్,అధికారులు మరియు క్రీడాకారులు,సిబ్బంది పాల్గొన్నారు

పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ

అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు - అభ్యంతరాలకు సెప్టెంబర్ 16 వరకు గడువు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు - రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమీక్ష

పెద్దపల్లి,సెప్టెంబర్ 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

సర్ కార్యక్రమంలో భాగంగా ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సెప్టెంబర్ 16 వరకు సమర్పించవచ్చని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్ కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు.సర్ ప్రక్రియలో చేపడుతున్న చర్యలు,డ్రాఫ్ట్ ఓటరు జాబితా,క్లెయిమ్‌లు,అభ్యంతరాలు, నోటీసులు,విచారణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు మాట్లాడుతూ డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చే క్లెయిమ్‌లు,అభ్యంతరాలన్నింటినీ నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.అర్హత కలిగిన ఏ ఓటరు పేరు కూడా జాబితాలో లేకుండా ఉండకూడదనే ఉద్దేశంతో సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.నో మ్యాపింగ్,అనామలీస్‌గా గుర్తించిన ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 1,49,194 నోటీసులు జనరేట్ చేయగా,అందులో 58,313 నోటీసులను సంబంధిత ఓటర్లకు అందజేసినట్లు వెల్లడించారు.నోటీసు జారీ చేసిన తేదీ నుంచి ఏడు రోజుల అనంతరం సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఆధ్వర్యంలో విచారణ నిర్వహిస్తామని చెప్పారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత గడువులోగా విచారణకు హాజరై తమ ఓటు హక్కుకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని సూచించారు. ఓటు హక్కును క్లెయిమ్ చేసుకునే సమయంలో భారత ఎన్నికల సంఘం ఆమోదించిన 11రకాల పత్రాల్లో ఒకదాన్ని ఆధారంగా సమర్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఓటరు పుట్టిన తేదీకి సంబంధించిన నిబంధనల ప్రకారం అవసరమైన సందర్భాల్లో తల్లిదండ్రులకు సంబంధించిన రికార్డులు,ఆధార పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు ఉన్న ప్రతి ఓటరు తన పేరు,వయస్సు,చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని, వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నా,పేరు జాబితాలో లేకపోయినా,అర్హత లేని పేరు ఉన్నట్లు గుర్తించినా నిర్దేశిత విధానంలో క్లెయిమ్,అభ్యంతరాన్ని సమర్పించాలని తెలిపారు. సర్ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఓటర్లకు అవసరమైన సమాచారాన్ని అందించాలని, నోటీసులు అందుకున్న ఓటర్లకు విచారణకు హాజరయ్యే విధానం,సమర్పించాల్సిన పత్రాలపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా తమ పరిధిలోని ఓటర్లకు సర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ కోరారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాను పరిశీలించి,అర్హత కలిగిన ఓటర్ల పేర్లు నమోదు అయ్యేలా, అవసరమైన సవరణలు జరిగేలా తమ సూచనలు,అభ్యంతరాలను నిబంధనల ప్రకారం సమర్పించాలని,క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ అనంతరం వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి, అవసరమైన చోట విచారణ నిర్వహించి నిబంధనల ప్రకారం పరిష్కరిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటర్లు సర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కుకు సంబంధించిన వివరాలను సరిచూసుకోవాలని,అవసరమైన క్లెయిమ్‌లు,అభ్యంతరాలను సెప్టెంబర్ 16లోగా సమర్పించాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని,అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు,రాజకీయ పార్టీలు,ప్రజలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు విజయ్,ఐటి టెక్నికల్ కిరణ్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,సెప్టెంబర్ 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో రోడ్లు,భవనాల శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వచ్చే మార్చి నెలలోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఆర్‌అండ్‌బీ శాఖ పనులపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల్లో జరుగుతున్న రహదారులు, భవనాలు, ఇతర ఆర్‌అండ్‌బీ పనుల పురోగతిని మండలాల వారీగా సమీక్షించారు. పనులు ప్రారంభం కానివి, వివిధ దశల్లో ఉన్నవి,పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న అన్ని ఆర్‌అండ్‌బీ పనులను వేగవంతం చేసి మార్చి నెలలోగా పూర్తి చేయాలని సూచించారు.పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.ముఖ్యంగా రహదారి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని,పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం పనులను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, పనుల పురోగతి,నాణ్యత,బిల్లుల చెల్లింపులను సమర్థవంతంగా పర్యవేక్షించాలని సూచించారు.ప్రతి పనికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి మండలంలో చేపడుతున్న ఆర్‌అండ్‌బీ పనులకు సంబంధించి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.ప్రారంభం కాని పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవడంతో పాటు,వివిధ దశల్లో ఉన్న పనులను వేగవంతం చేయాలని,పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా నాణ్యతతో కూడిన రహదారులు,భవనాలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఆర్‌అండ్‌బీ ఈ ఈ భావ్ సింగ్,ఏఈలు,డీఈలు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 12 లోక్ అదాలత్‌ను సక్సెస్ చేయాలి

- పెద్ద సంఖ్యలో కేసుల పరిష్కారానికి పోలీసు, న్యాయవాదులు సహకరించాలి

- సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్1 (ప్రజా కలం) సెప్టెంబర్ 12న నిర్వహించనున్న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పోలీసులు, మీడియేషన్ కోఆర్డినేటర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన లోక్ అదాలత్‌కు పోలీసులు, న్యాయవాదులు అందించిన సహకారం అభినందనీయమన్నారు. అదే స్ఫూర్తితో ఈసారి కూడా భారీ సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవడంతో కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి, ఎస్సైలు కిరణ్ కుమార్, నవీన్ కుమార్, అనిల్ కుమార్, సందీప్ రావు, మీడియేషన్ కోఆర్డినేటర్లు ఓజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేశ్, పసునూరి శ్రీనివాస్, లోక్ అదాలత్ సభ్యులు జేడీ సుధాకర్, రిటైనర్ లాయర్లు పుప్పాల భానుమూర్తి, తోగిటి రాజశేఖర్ పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా కడితే.. కఠిన చర్యలే!

మెట్‌పల్లిలో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ యంత్రాంగం ఫోకస్.. పలు నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 1(ప్రజాకలం)

మెట్‌పల్లి పట్టణంలో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై మున్సిపల్ యంత్రాంగం దృష్టి సారించింది. నిర్మాణదారులు నిబంధనలను పట్టించుకోకుండా ముందుకు సాగితే చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేస్తూ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను వేగవంతం చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిటీ నిర్ణయం మేరకు పట్టణంలోని 8వ వార్డులో 1191, 1192 ప్రాంతాల్లో ప్రారంభ దశలో ఉన్న నిర్మాణంతో పాటు మరో నివాస భవనం, 17వ వార్డులోని ఓ కమర్షియల్ నిర్మాణంపై అధికారులు చర్యలు చేపట్టారు. ఆయా నిర్మాణాలపై అందిన ఫిర్యాదులను పరిశీలించిన అధికారులు ముందుగా నోటీసులు జారీ చేశారు. అనంతరం నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిటీకి నివేదించారు. కమిటీ పరిశీలన అనంతరం చర్యలకు సిఫారసు చేయడంతో కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు రంగంలోకి దిగాయి.

అనుమతి ఒకలా.. నిర్మాణం మరోలా ఉంటే కుదరదు!

మంజూరైన భవన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం, అవసరమైన అనుమతులు లేకుండానే పనులు ప్రారంభించడం వంటి వాటిపై అధికారులు కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణదారులు ముందుగానే అనుమతులు పొందడంతో పాటు, ఆమోదించిన ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. తాజా చర్యలతో మెట్‌పల్లి పట్టణంలో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ యంత్రాంగం ఇకపై మరింత కఠినంగా వ్యవహరించబోతుందనే సంకేతాలు వెలువడ్డాయి. అయితే పట్టణంలోని ఇతర నిర్మాణాలపైనా అధికారులు ఇదే స్థాయిలో తనిఖీలు చేపట్టి, నిబంధనలను ఉల్లంఘించిన వాటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడాలంటే చర్యలు నిరంతరం కొనసాగాలి.. నిబంధనలు ఉల్లంఘించిన ప్రతి నిర్మాణంపై సమానంగా చర్యలు ఉండాలన్నదే పట్టణ ప్రజల డిమాండ్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, టీపీఓ కే. భూపతి, టీపీఎస్ అశోక్, టీపీబీక్యూ యమున, రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ సమరం!

- వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వినూత్న నిరసనలు.

- మండల, డివిజన్ కేంద్రాల్లో ఆందోళనలకు పిలుపు.

సెప్టెంబర్ 01ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /హాసన్ పర్తి) కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తవుతున్న సందర్భంగా ఆ పార్టీ ఎన్నికల హామీలను, ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ కార్యాచరణకు సిద్ధమైంది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రేపటి నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి, ప్రజలకు 'బాకీ కార్డు' చూపించి మోసం చేసిందని వారు ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వం నట్టేట ముంచిందని విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని మండల, డివిజన్ కేంద్రాల్లో రేపటి నుంచి వినూత్న నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్టరీబాబు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజినీకుమార్, 1వ డివిజన్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీధర్, 55వ డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, హసన్‌పర్తి డివిజన్ మాజీ అధ్యక్షుడు జక్కు రమేష్ మాట్లాడారు.తాజా మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, రైతులు, యువ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఏడు రోజుల పాటు జరిగే నిరసన కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో త్వరలో రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలు

హనుమకొండ సెప్టెంబర్ 1 ప్రజా కలం ప్రతినిధి హైదరాబాద్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ,తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ ఇన్‌చార్జ్ చైర్మన్ ఎం.దాన కిషోర్,IAS ను తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల రెడ్ క్రాస్ చైర్మన్లు,రాష్ట్ర పాలక మండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తలసేమియా,సికిల్ సెల్ బాధితులకు పెన్షన్ మంజూరు చేయడంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా అందించిన సహకారానికి దాన కిషోర్ ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించిన ప్రత్యేక మెంబర్‌షిప్ డ్రైవ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 70 వేల మంది సభ్యులను చేర్చడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు,కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.దాన కిషోర్ మాట్లాడుతూ.. ఆరోగ్యం, విపత్తు నిర్వహణ,రక్తదానం,పోషణ తదితర సేవా రంగాల్లో తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ పాత్రను మరింత బలోపేతం చేసేందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. మెంబర్‌షిప్ డ్రైవ్ పూర్తయినందున రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డా.పి. విజయచందర్ రెడ్డి,రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు,వివిధ జిల్లాల రెడ్ క్రాస్ చైర్మన్లు,రాష్ట్ర పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బైంసా ఏరియా ఆసుపత్రిలో పార్డి (బి) మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

– గాయపడిన బాధితులకు ఆసుపత్రిలో పరామర్శ

నిర్మల్ సెప్టెంబర్ 01 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) జీపు బోల్తా పడి కుబీర్ మండలం పార్డి (బి)గ్రామానికి చెందిన నలుగురు మృతి చెందడంతో పాటు ఏడుగురికి తీవ్ర గాయాలు కావడంతో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పరామర్శించారు. పోస్టుమార్టం గదిలో మృతదేహాలను పరిశీలించి, జరిగిన సంఘటన ను అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని బాధితులను ఓదార్చారు. అనంతరం డాక్టర్ ప్రీతం ఆసుపత్రి, జిడిఆర్ హాస్పిటల్, వెంకటేశ్వర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో ఓకే గ్రామానికి చెందిన నలుగురు మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాల్సిందిగా డాక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయాల పాత్ర కీలకం

నిర్మల్ సెప్టెంబర్ 01 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ముధోల్ మండల కేంద్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ గణిత విజ్ఞాన, సంస్కృతి మహోత్సవశీ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్–2026 పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోటీల్లో గెలుపు, ఓటములు సహజమని, విద్యార్థులు గెలుపు కోసం నిరంతరం కృషి, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడంలో శిశు మందిర్ విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. నైతిక విలువలతో కూడిన విద్యాభ్యాసం విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడుతుందని, అలాంటి విలువలను అందించడంలో శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

పెండింగ్‌లోని 6 డీఏలు వెంటనే విడుదల చేయాలి

పీఆర్‌సీ అమలు చేయాలి – నల్లబ్యాడ్జీలతో టీజీఈజేఏసీ నాయకుల నిరసన

సెప్టెంబర్ 01 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /రాయపర్తి)

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీజీఈజేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం 'పెన్షన్ విద్రోహ దినం'గా పాటిస్తూ రాయపర్తి మండల తహసీల్దార్ కార్యాలయం, మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పీఆర్‌సీ గడువు ముగిసి మూడేళ్లు కావస్తున్నా అమలుకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. వెంటనే పీఆర్‌సీ నివేదిక తెప్పించి అమలు చేయాలని కోరారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రతి ఆరు నెలలకోసారి పెంచాల్సిన డీఏను ప్రభుత్వం విడుదల చేయకుండా ఆరు డీఏలు పెండింగ్‌లో పెట్టడం సరికాదన్నారు. పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయడంతోపాటు ఉద్యోగుల పెండింగ్ బిల్లులను ప్రతి నెలా రూ.2 వేల కోట్ల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు.

సీపీఎస్ ఉద్యోగులకు శాపంగా మారిందని..

2004 సెప్టెంబర్ 1 నుంచి అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ఉద్యోగులకు ఆశనిపాతంగా మారిందని నాయకులు విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్

విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల మూలవేతనంలో గత నాలుగు నెలలుగా 1.5 శాతం కోత విధిస్తున్నప్పటికీ ఆరోగ్య కార్డులు జారీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈహెచ్ఎస్‌ను సమర్థవంతంగా అమలు చేసి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని టీజీఈజేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు కాంద్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాంరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుండు కరుణాకర్, మండల అధ్యక్షుడు గొడిశాల మల్లేశం, టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శ్రీనివాసులు, సతీష్, డీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీదేవి, ఎంఆర్‌ఓ, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఎంఆర్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరూరి రమేష్ కు ఎమ్మెల్యే నాగరాజును విమర్శించే నైతిక హక్కు లేదు

– ఆరూరి విమర్శలు ప్రజలకు నవ్వు తెప్పిస్తున్నాయి!

– తొమ్మిదిన్నరేళ్లు పాలన అంతా ల్యాండ్ పూలింగ్ లు లారిఛార్జ్ లేనాయే?

– పోలీసులను బెదిరించి ఫామ్ హౌజ్ లు కట్టించుకున్న ఘనత మీది??

– నచ్చిన అధికారికి పోస్టింగ్ నచ్చకపోతే కేసులు పెట్టి ఊస్టింగ్??

– నిన్ను నమ్మిన ఏ కార్యకర్తకు న్యాయం చేసావో నిజాయితీగా చెప్పు??

– పైసలతో గెలుస్తా అనుకున్న నీ అహం పై ప్రజలు ఇచ్చిన తీర్పును మర్చిపోవద్దు

– మాజీ ఎమ్మెల్యే ఆరూరిపై పదునైన వ్యాఖ్యలతో బొల్లెపెల్లి మధు ఫైర్

సెప్టెంబర్ 1 ఐనవోలు: (ప్రజా కలం ప్రతినిధి)

మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని అయినవోలు మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థి బొల్లెపెల్లి మధు విమర్శించారు. తొమ్మిదిన్నరేళ్లు అధికారంలో ఉండి నియోజకవర్గానికి ఏం చేశారో ముందుగా ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

భూముల నుంచి పోలీస్ వ్యవస్థ వరకు..

గత పాలనలో రైతుల భూముల విషయంలో ఒత్తిళ్లు, ఆందోళన చేసిన రైతులపై పోలీసుల చర్యలు, పోలీస్ స్టేషన్ల ఏర్పాటు, అధికారుల పోస్టింగుల్లో రాజకీయ జోక్యం, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో ఒత్తిళ్లు వంటి ఆరోపణలు ఉన్నాయని మధు అన్నారు.

కేసులతో కక్ష సాధింపు.. కార్యకర్తలకు అన్యాయం

రాజకీయంగా ఎదుగుతున్న నాయకులపై కేసులు పెట్టించడం, ఎస్సీ, ఎస్టీ కేసులను రాజకీయంగా ఉపయోగించారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ రవీందర్‌రావు వ్యవహారంతో పాటు అయినవోలు గౌడ సంఘం భూముల వివాదంపైనా రమేష్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సర్పంచ్, ఎంపీటీసీ టికెట్ల విషయంలో కష్టపడిన కార్యకర్తలను పక్కనపెట్టి అనుచరులకు ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు.

నాగరాజును విమర్శించే హక్కు ఎక్కడిది???

ప్రస్తుత ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇస్తున్నారని మధు అన్నారు. రియల్ ఎస్టేట్, భూకబ్జాలు, సెటిల్మెంట్లు, పోలీస్ పోస్టింగుల ఆరోపణలు లేని నాగరాజుపై రమేష్ విమర్శలు చేయడం విడ్డూరమన్నారు.

ప్రజల తీర్పును మరిచిపోవద్దు

గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తు చేసుకోవాలని ఆరూరికి సూచించారు. గత పాలనలోని భూ, పోలీసు, రాజకీయ వ్యవహారాలపై తమ వద్ద ఉన్న ఆధారాలను అవసరమైతే ప్రజల ముందు ఉంచుతామని బొల్లెపెల్లి మధు స్పష్టం చేశారు.

డ్రై రన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

– అంజనగిరి రిజర్వాయర్‌లో ప్రత్యామ్నాయ పంప్‌హౌస్ పనులను పరిశీలించిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 1 ప్రజా కలం (ప్రతినిధి): మిషన్ భగీరథ ప్రత్యామ్నాయ పంప్‌హౌస్ ద్వారా ప్రజలకు నిరంతరంగా, సురక్షితమైన తాగునీటిని అందించేందుకు చేపడుతున్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నార్లాపూర్ శివారులోని అంజనగిరి రిజర్వాయర్ వద్ద నిర్మిస్తున్న ప్రత్యామ్నాయ పంప్‌హౌస్‌ను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పంప్‌హౌస్ నిర్మాణ పనుల పురోగతి పంపుల ఏర్పాటు విద్యుత్ సరఫరా ఇతర సాంకేతిక ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. మొత్తం 6 పంపులను ఏర్పాటు చేయనున్నామని ప్రస్తుతం 4 పంపుల పనులు తుది దశకు చేరుకున్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ నెల 7న డ్రై రన్ నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో డ్రై రన్‌కు ముందే అన్ని సాంకేతిక విద్యుత్ సంబంధిత పనులను పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి సాంకేతిక లోపాలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పంపుల పనితీరును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి పంపు 1.7 మెగావాట్ల సామర్థ్యంతో పనిచేసేలా ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కో పంపు ద్వారా సుమారు 9,000 క్యూబిక్ మీటర్ల నీటిని ఎత్తిపోసే సామర్థ్యం ఉంటుందని అధికారులు తెలిపారు. డ్రై రన్ పూర్తయిన అనంతరం వెట్ రన్ నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో పంప్‌హౌస్‌ను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలోని 3,912 గ్రామాలకు తాగునీరు అందించడమే లక్ష్యంగా మిషన్ భగీరథ పనులు కొనసాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు ప్రజలకు నిరంతరం సురక్షితమైన తాగునీరు అందించే విషయంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని స్పష్టం చేశారు పనుల్లో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని ఎట్టి పరిస్థితుల్లో ను జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు పంప్ హౌస్ నిర్మాణం పంపుల ఏర్పాటు విద్యుత్ సరఫరా తదితర పనులను సమన్వయంతో పూర్తిచేసి నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టులను అందుబాటులోకి తేవాలని సూచించారు

పీఏసీఎల్ బాధితులకు అండగా ఉంటాం

– జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

– మొగిలి గ్రామంలో భూ బాధిత రైతులతో సమావేశం

తానూర్, సెప్టెంబర్ 01(ప్రజా కలం): పీఏసీఎల్ భూ బాధిత రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా భరోసా ఇచ్చారు, తానూర్ మండల పరిధిలోని మొగిలి గ్రామంలోని విఠలేశ్వర ఆలయ ప్రాంగణంలో పీఏసీఎల్ (పెరల్స్) భూ బాధిత రైతులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు, బాధితుల వివరాలను పంచాయతీ కార్యదర్శులు, జీపీవోల ద్వారా సేకరించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు,అవసరమైతే సమగ్ర సర్వే నిర్వహించి, గ్రామసభలు ఏర్పాటు చేసి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని రైతులకు స్పష్టం చేశారు,అలాగే గ్రామంలోని రోడ్ల మరమ్మతులపై వచ్చిన వినతులకు స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామన్నారు,అనంతరం శ్రీ విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎంసీ చైర్మన్ షిండే ఆనంద్‌రావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, సర్పంచ్ ఉష – దర్శన్, ఉపసర్పంచ్ నితిన్ మరియు స్థానిక అధికారులు,నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఆచరణాత్మక విద్యతోనే సృజనాత్మకత

– కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

తానూర్, సెప్టెంబర్ 01(ప్రజా కలం): పుస్తక పరిజ్ఞానంతో పాటు ఆచరణాత్మక విద్యను అందించినప్పుడే విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం తానూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వసతిగృహం, పరిసరాలను పరిశీలించి, పిచ్చిమొక్కలను తొలగించి ప్రాంగణాన్ని ఆహ్లాదకరంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు 100% ఉండేలా చూడాలన్నారు. పదో తరగతి సిలబస్‌ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, వార్షిక పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి, బోర్డుపై గణిత లెక్కలు రాయించి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థినులకు పెన్నులను బహుమతిగా అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ మహేందర్‌నాథ్, ఎంపీడీవో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

హిప్నెల్లీ లో కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

తానూర్,సెప్టెంబర్ 01(ప్రజా కలం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం హిప్నెల్లి గ్రామంలో వైభవంగా జరిగింది, సర్పంచ్ గంగసాగర – శివరాం చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు ఈ కార్డులను అందజేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అజీజ్, డీలర్ సాహెబ్ రావు, ఉప సర్పంచ్ గంగాధర్ పాల్గొని లబ్ధిదారులకు కార్డుల ప్రాముఖ్యతను వివరించారు, వార్డు మెంబర్లు దత్తు, సాహెబ్ రావు, రామ్ పటేల్, దత్తు పటేల్, బాబు మియా లతో పాటు స్థానిక యువకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,డిజిటల్ కార్డుల ద్వారా పారదర్శకంగా బియ్యం మరియు ఇతరు సరుకులు అందుతాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మత్తు పదార్థాలు సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

– కొయ్యురు ఎస్ఐ మహేందర్ కుమార్

మల్హర్. సెప్టెంబర్ 01 ప్రజాకలం ప్రతినిధి కొయ్యురు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి వివిధ గ్రామలలో యువత మత్తుకు గంజాయి కి అలవాటు పడుతున్నారని, అలాంటి వాళ్ల పేర్లు పోలీస్ రికార్డు ఉన్నాయి. ఇందులో అనుమానం వచ్చిన ఇద్దరు యువకులను మందపల్లి రాజు, కందుగుల శ్రీనివాస్ రాపిడ్ పరీక్ష చేయగా పాజిటివ్ రాగానే ఇరువురు పైన ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని అనుమానం కలిగి వెంటనే రాపిడ్ టెస్ట్ ద్వారా ఆరు నెలల్లో ఎప్పుడు సేవించరన్నది తెలిసి పోతుంది. ఇప్పటికైనా అలవాటు ఉన్నట్లయితే స్వచ్ఛందంగా పోలీసు స్టేషన్ వచ్చి టెస్ట్ చేసుకోవాలి, ఇలాంటి వారికి కేసు నమోదు చెయ్యకుండా డి అడిక్షన్ సెంటర్ పంపించి అలవాటు మానిపించే ప్రయత్నం చేయబడుతుంది. మత్తు పదార్థాలు అమ్మిన, రవాణా చేసిన చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహేందర్ కుమార్ హెచ్చరించారు. ఇట్టి విషయంలో యువత తల్లిదండ్రులు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ తెలిపారు..

నాగర్‌కర్నూల్‌లో ఘనంగా పెన్షన్ విద్రోహ దినం

– సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి
– పెండింగ్ డీఏలు రెండో పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 01 (ప్రజా కలం):

ఉద్యోగుల హక్కులు, భవిష్యత్ భద్రత కోసం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నాగర్‌కర్నూల్‌లో మంగళవారం పెన్షన్ విద్రోహ దినాన్ని ఘనంగా నిర్వహించారు. టీజీఈజేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సీపీఎస్ రద్దు చేయాలిఓపీఎస్ అమలు చేయాలి రెండో పీఆర్సీని వెంటనే అమలు చేయాలి పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను తక్షణమే విడుదల చేయాలి అంటూ నినాదాలు చేశారు. ఉద్యోగుల ఆర్థిక, సామాజిక భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వారి న్యాయమైన

డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. టీజీఈజేఏసీ నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవితం భద్రతపై ఆందోళన నెలకొంటోందని పేర్కొన్నారు. ఉద్యోగులకు భరోసా కల్పించేలా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగుల వేతన సవరణ కోసం రెండో పీఆర్సీని వెంటనే అమలు చేయడంతో పాటు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్)ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. టీజీఈజేఏసీ నాయకుడు భావండ్ల వెంకటేష్ మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అన్ని ఉద్యోగ సంఘాలను కలుపుకొని ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు ఉద్యోగుల హక్కులు పెన్షన్ భద్రత ఆర్థిక ప్రయోజనాలు పరిరక్షణ కోసం భవిష్యత్తులో మరిన్ని ఉద్యమ పోరాటాలు చేపడతామన్నారు నిరసన కార్యక్రమంలో టి జి ఈ జెఎసి నాయకులు ఉద్యోగ సంఘాలు పాల్గొన్నారు.

ఖైదీలకు ఉచిత న్యాయసేవలు అందిస్తాం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నిహారిక

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 01 (ప్రజా కలం): రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నాగర్‌కర్నూల్ కార్యదర్శి శ్రీమతి నిహారిక మంగళవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని సబ్‌జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడి జైలులో వారికి కల్పిస్తున్న వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరఫున ఉచితంగా ప్రభుత్వ న్యాయవాదిని నియమిస్తామని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరికీ న్యాయ సహాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం జైలు వంటశాలను, వంట సరుకులు, ఆహార పదార్థాలను పరిశీలించారు. ఖైదీలకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. తదుపరి జైలు పరిసరాలను కలియతిరిగి పరిశుభ్రతను పరిశీలించారు. జైలు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పవన శేష సాయి, భవాని బాయి, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలి: కలెక్టర్

గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 1 (ప్రజా కలం):

యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ తదితర ఎరువులను కొనుగోలు చేసే సమయంలో 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్' యాప్‌ను వినియోగించే విధానంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం శాంతినగర్‌లోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల విత్తనాలు, ఎరువుల నిల్వలు, విక్రయాల వివరాలను పరిశీలించి, దుకాణ యజమానులతో మాట్లాడారు. ప్రతి ఎరువుల దుకాణం వద్ద యాప్ వినియోగంపై స్పష్టమైన అవగాహన బోర్డును ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు ఎరువుల కొనుగోలు ప్రక్రియను సులభంగా అర్థం చేసుకునేలా అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని అధికారులకు తెలిపారు. రైతులకు ఎరువుల లభ్యత, విక్రయాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఏడీఏ శివనాగిరెడ్డి, ఎంఏఓ రాధ, ఏఈఓలు విమల, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రచార రోజులను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలి

- సెప్టెంబర్ 16 వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 01 (ప్రజా కలం): ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశంలో నిర్వహిస్తున్న ప్రచార రోజులను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. సెప్టెంబర్ 16వ తేదీ వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 5, 6, 12, 13 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారులు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు ఫారం-6 ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు మార్పులు చేర్పులు అవసరమైన వారు ఫారం-7, 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం అందని వారు డిక్లరేషన్ ఫారంతో పాటు ఫారం-6ను సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్ఐఆర్‌లో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీలో నిర్వహించే హియరింగ్‌కు అవసరమైన ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు. రీ-హియరింగ్‌కు ఒక్కసారి మాత్రమే అవకాశం ఉంటుందని అందువల్ల ముందుగానే అన్ని ఆధారాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కుల ధ్రువీకరణ పత్రం ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్ జనన ధ్రువీకరణ పత్రం తదితరాలు ముఖ్యమైన ఆధారాలుగా పరిగణించబడతాయని పేర్కొన్నారు. 2004 తర్వాత జన్మించిన వారు తమ తల్లిదండ్రులిద్దరి ధ్రువపత్రాలతో పాటు సంబంధిత ఓటరు ధ్రువపత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. 2004కు ముందు జన్మించిన వారు తమ ధ్రువపత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి కి సంబంధించిన ఆధారాలు సమర్పించాలని తెలిపారు జిల్లాలో ఇప్పటివరకు దాదాపు లక్ష మంది ఓటర్లకు ఎస్ఐఆర్ నోటీసులు జారీ చేసినట్టు కలెక్టర్ తెలిపారు నోటీసులు అందుకున్న ప్రతి ఒక్క ఓటర్లు నిర్ణీత సమయంలో హియరింగ్ కు హాజరై ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సహకరించాలని కోరారు

ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలి

– భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

నాగర్ కర్నూల్ సెప్టెంబరు 01(ప్రజా కలం): 2004 తర్వాత ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఓ పి ఎస్)ను అమలు చేయాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న "పెన్షన్ విద్రోహ దినోత్సవం" సందర్భంగా ఉద్యోగులు నిరసన చేపట్టారు. మంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా బీసీ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు కే. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యత్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి ఓ పి ఎస్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎస్ విధానంలో ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం పెన్షన్‌పై భరోసా లేకుండా పోతుందని దీర్ఘకాలికంగా ఉద్యోగుల కుటుంబాల ఆర్థిక భద్రతపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన భద్రమైన జీవితం అందించేందుకు ఓ పి ఎస్ ఎంతో అవసరమన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కూడా సిపిఎస్ విధానంపై సమగ్రంగా పునరాలోచించి దేశవ్యాప్తంగా ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలుపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కే. వెంకటేశ్వరరావు కోరారు. ఉద్యోగుల పెన్షన్ హక్కు కోసం చేపడుతున్న ఉద్యమానికి అన్ని ఉద్యోగ సంఘాలు, ఉద్యోగులు ఐక్యంగా మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. నల్ల బ్యాడ్జీల నిరసన ద్వారా ఉద్యోగుల పెన్షన్ సమస్యను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

వెయ్యి రోజుల్లోనే అభివృద్ధికి కొత్త దిశ

- గ్రామీణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం: యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాసం శ్రీనాథ్

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజాకలం)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిచ్చిందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాసం శ్రీనాథ్ అన్నారు. మంగళవారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతు గతంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చూపుతూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తుందని వాసం శ్రీనాథ్ తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల్లోనే ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. గ్రామాల్లో రహదారులు, ఇళ్ల నిర్మాణం, రవాణా సౌకర్యాలు, సంక్షేమ పథకాలు వంటి పలు రంగాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు. మండల ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అనిశెట్టిపల్లి--ఆళ్లపల్లి ప్రధాన రహదారి నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలపడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని వాసం శ్రీనాథ్ అన్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే మండలంలోని అనేక గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. వ్యవసాయం, వ్యాపారం, విద్య, వైద్యం తదితర అవసరాల కోసం ప్రయాణించే ప్రజలకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందని వాసం శ్రీనాథ్ పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డుల అందజేత వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉన్నాయని తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానుందని శ్రీనాథ్ తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని అన్నారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నులకతాటి శ్రీను, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల ఇందుకుమార్, మార్కోడు గ్రామ శాఖ అధ్యక్షులు వీరభద్రాచారి, ఆత్మ కమిటీ సభ్యులు బూర్ణ రవి, కాంగ్రెస్ నాయకులు ఉల్లోజు భరత్, మంద సాయిరాజ్, శ్రీరామ్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డులపై ప్రధాని మోదీ ఫోటో పెట్టాలి

బీజేపీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి, మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్ డిమాండ్

పాలేరు సెప్టెంబర్ 01(ప్రజా కలం న్యూస్)కూసుమంచి మండల కేంద్రంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో లేకపోవడాన్ని నిరసిస్తూ బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి, మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్ నిరసన తెలిపారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా5 కేజీల రేషన్ బియ్యం అందిస్తోందని వారు పేర్కొన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక్క కేజీ బియ్యం అందిస్తూ మొత్తం తామే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం అన్యాయమన్నారు. స్మార్ట్ కార్డులపై ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు, పేర్లను తొలగించి ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి రేషన్ దుకాణంలో ప్రధాని మోదీ ఫోటోతోనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని రేషన్ డీలర్లకు విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఒకేసారి నలుగురికి అంత్యక్రియలు

- శోకసంద్రంలో గ్రామస్తులు

నిర్మల్ సెప్టెంబర్ 01 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) నిర్మల్ జిల్లా కుబీర్ మండలం పార్డి (బి) గ్రామంలో ఘోర విషాదం నిండింది. మంగళవారం మధ్యాహ్నం గ్రామంలోని స్మశానవాటికలో నలుగురికి ఒకేసారి దహన సంస్కారాలను నిర్వహించారు. సోమవారం సాయంత్రం మహారాష్ట్రలోని హుడి, తోటంబ గ్రామాల మధ్య జీప్ పల్టీ కొట్టడంతో పార్డి(బీ) గ్రామస్తులు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మృతిచెందిన నలుగురి అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య ముగిశాయి. ఒకేసారి నలుగురిని పాడెలపై శ్మశానానికి మోసుకెళ్తుంటే బంధువులు, ఊరి జనం కంటతడి పెట్టారు. ఎప్పుడూ ఆప్యాయంగా పలకరించే నలుగురు వ్యక్తులు ఒకేసారి అనంతలోకాలకు వెళ్లడంతో గ్రామం దిగ్భ్రాంతిలో మునిగిపోయింది. స్మశానవాటికలో నలుగురికి ఒకేసారి దహన సంస్కారాలను నిర్వహించారు. మృతి చెందిన సాయిలు, గంగాధర్, గౌరాబాయి, తులసీరామ్ల మృతదేహాలను ఒకదాని వెనుక ఒకటి అంత్యక్రియలకు తీసుకువచ్చారు. నాలుగు కుటుంబాల బంధువులు, గ్రామస్థులతో గ్రామం జనసంద్రమైంది. బంధువుల రోదనలతో స్మశానంలో ప్రతి ఒక్కరూ కన్నీరు కార్చారు.

సంచార జాతులకు ప్రభుత్వమే ఆత్మగౌరవ భవనాలు నిర్మించి ఇవ్వాలి

ప్రతి కులానికి ప్రత్యేక భవనం ఏర్పాటు చేయాలి: సంచార జాతుల నాయకుల డిమాండ్

ఖమ్మం సెప్టెంబర్ 01(ప్రజా కలం న్యూస్)విముక్తి జాతుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఖమ్మం IDOC కాంప్లెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంచార జాతుల నాయకులు పాల్గొని ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమానికి సంచార జాతుల ఖమ్మం జిల్లా అధ్యక్షులు వల్లెపు సోమరాజు, అధ్యక్షత వహించారు. డా. కె.వి. కృష్ణారావు , దెరంగుల బ్రహ్మం,ప్రధాన వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వల్లెపు సోమరాజు, మాట్లాడుతూ సంచార జాతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. సంచార జాతులకు చెందిన ప్రతి కులానికి ప్రభుత్వమే స్థలం కేటాయించి, ఆత్మగౌరవ భవనాలను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డా. కె.వి. కృష్ణారావు గారు మాట్లాడుతూ సంచార జాతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని అన్నారు. ఆత్మగౌరవ భవనాలు కేవలం సమావేశాల కోసం మాత్రమే కాకుండా ఆయా కులాల సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరారు. దెరంగుల బ్రహ్మం, మాట్లాడుతూ సంచార జాతుల పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక బాధ్యత ఉందన్నారు. ప్రతి కులానికి ఆత్మగౌరవ భవనం నిర్మించి ఇవ్వడంతో పాటు, వాటి నిర్వహణకు కూడా ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

నాయకుల ప్రధాన డిమాండ్లు

సంచార జాతులకు చెందిన ప్రతి కులానికి ప్రభుత్వమే ఆత్మగౌరవ భవనం నిర్మించి ఇవ్వాలి.

ఆత్మగౌరవ భవనాల కోసం ప్రభుత్వమే స్థలం కేటాయించాలి.

భవనాల నిర్మాణానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.

ఆయా కులాల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే విధంగా భవనాలను అభివృద్ధి చేయాలి.

భవనాల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి.

సంచార, విముక్త జాతుల అభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ ప్రణాళిక రూపొందించాలి.

సంచార జాతుల యువతకు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి.

నామినేటెడ్ పదవుల్లో సంచార జాతులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి.

"ఆత్మగౌరవ భవనం అనేది కేవలం ఒక భవనం కాదు-ప్రతి సంచార జాతి కులం యొక్క చరిత్ర, సంస్కృతి, ఐక్యతకు ప్రతీక. అందుకే వాటిని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి" అని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పొదిలి నరసింహారావు, పూసల శ్రీ షేక్ మస్తాన్, గారడీ సాయిబు శ్రీ పఠాన్ బడే ఖాన్, శ్రీ బత్తుల గోపాల్, శ్రీ ఒర్సు కృష్ణ, శ్రీ మల్లూరు కృష్ణయ్య, శ్రీ బాలేఘాట్ నరసింహారావు తదితర ముఖ్య అతిథులు పాల్గొన్నారు. అలాగే చల్లాయాలద్రి, వల్లెపు హరిష్, నాగేశ్వరరావు, రాము, ఉపేందర్, రాములు, పెనుగొండ వీరయ్య, వెంకన్న, వేముల వెంకటనారాయణ, సర్వేశ్, ఎడుకొండలు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితర సంచార జాతుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ దివాకర టి.ఎస్.ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఖమ్మం, సెప్టెంబర్ 01(ప్రజా కలం న్యూస్) సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను కోరారు. ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ ను దివాకర టి.ఎస్ ను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. అభివృద్ధి పనులు, రైతుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

పదవుల కంటే జిల్లా అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం

- మహబూబ్‌నగర్ సమగ్ర అభివృద్ధే లక్ష్యం - 603 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణపు పనులు

- 9 డివిజన్లలో యూజీడీ పనులకు నేడు భూమిపూజ - మూడేళ్లలో నగరమంతా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేస్తాం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్01: మహబూబ్‌నగర్ నగర ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మహబూబ్‌నగర్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహబూబ్‌నగర్‌కు చారిత్రక ప్రాధాన్యత ఉందని, మున్సిపాలిటీగా ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న నగరం 2026లో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపాంతరం చెందిందని తెలిపారు. నగరం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలంటే కీలకమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబ్‌నగర్ నగరంలో యూజీడీ వ్యవస్థ ఏర్పాటుకు ఈ ఏడాది 603 కోట్లు మంజూరయ్యాయని, ముందుగా నగరంలోని తొమ్మిది డివిజన్లలో పనులకు నేడు భూమిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే విడతల వారీగా నగరంలోని అన్ని ప్రాంతాల్లో యూజీడీ నిర్మాణ పనులు చేపడతామని, రాబోయే మూడు సంవత్సరాల్లో నగరమంతా యూజీడీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మురుగునీటిని శుద్ధి చేయకుండా బయటకు విడుదల చేయకూడదని, ఇందుకోసం మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. మురుగునీటిని పూర్తిస్థాయిలో శుద్ధి చేసి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో మహబూబ్‌నగర్ నగరానికి అవసరమైన తాగునీటి సరఫరా, వాటర్ రిజర్వాయర్ల నిర్మాణం తదితర ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉన్న 20 మిలియన్ లీటర్ల సామర్థ్యానికి అదనంగా 18 మిలియన్ లీటర్ల సామర్థ్యాన్ని పెంచుతూ 14 రిజర్వాయర్ల నిర్మాణానికి అనుమతి లభించిందని, ఇప్పటికే 11 రిజర్వాయర్లకు శంకుస్థాపన పూర్తయిందని వెల్లడించారు. నగరానికి అవసరమైన వాటర్ రిజర్వాయర్‌ను మంజూరు చేయడంతో పాటు నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే మొదటి ఫేస్ లో 200 కోట్లతో ఐఐఐటీ కళాశాల నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మరియు ముడా నిధులతో 1.50 కోట్లతో ట్యాంక్‌బండ్ సుందరీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. నగరాలు కేవలం వాటర్ సప్లై స్కీమ్‌లు, యూజీడీ, పార్కులు, భవనాల నిర్మాణంతో మాత్రమే అభివృద్ధి చెందవని, అక్కడ నివసించే ప్రజలే నిర్మిస్తారని పేర్కొన్నారు. మౌలిక వసతులతో పాటు ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేయడం కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల విద్య, ఆరోగ్యం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, వంటి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పిల్లలకు ఏం కావాలి, వారికి ఎలాంటి సౌకర్యాలు అందడం లేదు, వారు తమ సమయాన్ని ఎలా వినియోగిస్తున్నారు వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పిల్లలతో నేరుగా మాట్లాడి వారి అవసరాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ శాఖలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పిల్లల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. బలహీన, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ప్రత్యేక అవకాశాలు కల్పించడంతో పాటు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచే శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గత సంవత్సరం 35 మంది విద్యా వాలంటీర్లు 30 పాఠశాలల్లో పనిచేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించారని, దానిని స్ఫూర్తిగా తీసుకుని ఈ ఏడాది 100 మంది విద్యా వాలంటీర్లను నియమించినట్లు ఆయన తెలిపారు. తనకు బాధ్యత అప్పగించిన దానిని స్వీకరించి, ఆ పనిలోనే నిమగ్నమై పనిచేయడం తన విధానమని, తనకు మరిన్ని పదవులు రావాలన్న ఆలోచన కంటే మహబూబ్‌నగర్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. "నాయకుడు ఎప్పుడూ ఎన్నికల కోసం మాత్రమే ఆలోచించే వ్యక్తి కాదని, నగర భవిష్యత్తు కోసం, రాబోయే తరాల కోసం ఆలోచించే వ్యక్తే నిజమైన ప్రజానాయకుడు" అని అన్నారు. ప్రజల ఆశీర్వాదం, మిత్రులు, మేధావులు, జర్నలిస్టుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఒక కోటి రూపాయలు అంటే కేవలం ఒక సంఖ్య కాదని, ఆ మొత్తంతో పిల్లల విద్య, ఆరోగ్యం, క్రీడలు తదితర అనేక కార్యక్రమాలు చేపట్టవచ్చని అన్నారు. మహబూబ్‌నగర్ ప్రజల సహకారం, సూచనలు, ఆశీస్సులతో అభివృద్ధి యజ్ఞాన్ని విజయవంతంగా కొనసాగిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి మంచి మెజారిటీతో గెలిపించిన మహబూబ్‌నగర్ ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేస్తానని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. మహేందర్, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, రమేష్ రెడ్డి, నాయకులు మైత్రి యాదయ్య, మున్నూరు రవి, యాదిరెడ్డి, అబ్దుల్ హక్, గోవింద్ యాదవ్, దాసరి రఘు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ ను ఉపసంహరించుకోవాలి

శుద్ధీకరణ పేరుతో ఖర్గేను అవమానించడం హేయమైన చర్య

రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ.

పాలేరు సెప్టెంబర్ 01(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం రూరల్/ ఏదులాపురం మున్సిపాలిటీకాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ..ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్ రోడ్ నుంచి మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా ఉత్తరాఖండ్ లోని హల్ద్వానీలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న సభా వేదిక ప్రాంతాన్ని "శుద్ధి" చేస్తున్నామనే నెపంతో, దళితుడైన ఆయనను తీవ్రంగా అవమానించిన బీజేపీ నేతలపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని, దళితులను అవమానించడం వారి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోట వీరభద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, డివిజన్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేముల లక్ష్మీకి జుజ్జులరావుపేట గ్రామ బీఆర్ఎస్ పార్టీ అండ

రోడ్డు ప్రమాద బాధితురాలికి తక్షణ ఆర్థిక సాయం

పాలేరు సెప్టెంబర్ 01(ప్రజా కలం న్యూస్)కూసుమంచి మండల పరిధిలోని మంగళవారం చేగోమ్మ క్రాస్‌రోడ్డు వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వేముల లక్ష్మీని జుజ్జులరావుపేట బీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు పరామర్శించారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కతట్ల ఉపేందర్, సర్పంచ్ దాట్ల సలీం సతీష్, యువ నాయకులు కంచర్ల దిలీప్‌రెడ్డి, నాగండ్ల ప్రభాకర్‌రావు, వల్లభనేని ప్రసాద్‌రావు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

జీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా మూడ్ బాలాజీ నాయక్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: సెప్టెంబర్ 01:(ప్రజా కలం న్యూస్): హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన గిరిజన విద్యార్థి సంఘం జీవీఎస్,రాష్ట్ర నూతన కమిటీల ఎన్నికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మూడ్ బాలాజీ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మూడ్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ, నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గిరిజన విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తానని. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, గిరిజన ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు మరియు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, సరైన భోజనం, వసతి సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకం వంటి సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, వాటి పరిష్కారం కోసం గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేసే వరకు నిరంతరం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విద్యార్థికి చేరేలా కృషి చేస్తామని, ప్రభుత్వం స్పందించని పక్షంలో ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు, ధర్నాలు చేపడతామని తెలిపారు. నన్ను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సంఘం జాతీయ వ్యవస్థాపకులు డా. ధారావత్ గణేష్ నాయక్, జాతీయ అధ్యక్షులు ఇందల్ రాథోడ్, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు వెంకట్ బంజారా, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ నాయక్, అలాగే జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులకు మూడ్ బాలాజీ నాయక్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఊకె శిరీష కుటుంబానికి అండగా తెలంగాణ ప్రభుత్వం

- పినపాక ఎమ్మెల్యే పాయం

- విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

ప్రజాకలం ప్రతినిధి ములకలపల్లి, సెప్టెంబర్ 1,: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం చౌటుగూడెం గ్రామానికి చెందిన ఊకె శిరీష హైదరాబాద్‌లోని ప్రైమ్ కేర్ హాస్పిటల్‌లో నర్సుగా విధులు నిర్వహిస్తూ అత్యాచారానికి గురై హత్య చేయబడిన విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. శిరీష స్వగ్రామమైన చౌటుగూడెంలోని ఆమె నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఓదార్చి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు పాయం తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. శిరీషపై జరిగిన దారుణ ఘటనపై ఎమ్మెల్యే తీవ్ర విచారం, ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే హత్యకు గురికావడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం, మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ మాట్లాడుతూ, ఊకె శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కుటుంబ పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం నుంచి వారికి అన్ని విధాలుగా అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు సహాయాన్ని అందించడంతో పాటు, ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని కూడా అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యేలు, ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా నిలుస్తామని, వారికి అవసరమైన సహాయ సహకారాల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

- స్థానిక సంస్థల అదన కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 01: జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రత, విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హాస్టల్ సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఖ+దీఎ ప్రత్యేక అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పారిశుధ్యం, ఆరోగ్యం, విద్యాబోధన, భద్రతా చర్యలపై సమీక్షించారు. వసతి గృహాలు, పాఠశాలల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. చెత్త, పిచ్చిమొక్కలు, పొదలు తొలగించి పాములు, విషపురుగులు సంచరించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన ఏ సమస్య తలెత్తినా వెంటనే స్పందించి అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, ఖ+దీఎల్లో సుమారు 25 వేల మంది విద్యార్థులు ఉన్నారని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అధికారులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందించేలా వారానికి ఒకసారి మోటివేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్లిప్ టెస్టులు, గ్రూప్ డిస్కషన్లు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచాలని తెలిపారు. ఆంగ్ల భాషపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ ఆంగ్ల పాఠాలు ప్రారంభించే ముందు 10 నుంచి 15 నిమిషాల పాటు ప్రాథమిక వ్యాకరణ అంశాలను బోధించాలని సూచించారు. విద్యార్థులకు ఆంగ్లంలో మాట్లాడే అవకాశాలు కల్పించాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, నెలకు ఒకసారి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బాలికల వసతి గృహాల్లో పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అధికారులు 15 రోజులకు కనీసం ఒకసారి తమ పరిధిలోని వసతి గృహాలు, పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో బసచేసి పరిస్థితులను పరిశీలించాలని అదనపు కలెక్టర్ కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును అధికారులపై నమ్మకంతో అప్పగిస్తున్నారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి సునీత, బి.సి సంక్షేమ అభివృద్ధి సంస్థ అధికారి విష్ణు నందన్, జి.సి.డి.ఓ ఆశ్ర ఖాద్రి, హాస్టల్ వెల్ఫేర్ ఆధికారులు, కె. జి. బి. వి ప్రత్యేక అధికారులు, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజాకలం) కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హథీరాం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భవత్ భద్రు, ఆల్ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముడిగ సమ్మయ్య మాట్లాడాతు రాష్ట్రవ్యాప్త పోరాటంలో భాగంగానే ఈ వినతిపత్రం ఇస్తున్నామని వారు తెలిపారు. 2004 సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన జూపా వల్ల ఉద్యోగులు అకాల మరణానికి గురైతే వారి కుటుంబాలకు తగినంత పెన్షన్ అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగి మరణం తర్వాత పిల్లల చదువులు, కుటుంబ పోషణ భారంగా మారుతుందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో జూపా రద్దు చేసి ఓపా అమలు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు దాటినా హామీ అమలు కాకపోవడంపై ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం హామీని నిలబెట్టుకుని ఓపా ను పునరుద్ధరించాలని, ఉద్యోగులకు ఉద్యోగ భద్రతతో పాటు పదవీ విరమణ అనంతరం ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తయ్య, బాలాజీ, మోహన్ బాబు, అగ్గి రామకృష్ణ, వీరన్న, కుమార్ రాజా, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, చందర్రావు, భోజ్య, నరేశ్, శంకర్, యర్రయ్య, ఆంజనేయులు, రాధ, స్రవంతి, దామోదర్, పాపయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమిస్తాం

- రాజ్యాంగ స్ఫూర్తికి అంత్యంత ప్రమాదకరం మోడీ

పాలేరు సెప్టెంబర్ 01(ప్రజాకలం న్యూస్) కూసుమంచి జాతీయ నూతన విద్యా విధానం రద్దుకై విద్యార్థులు ఉద్యమించాలని, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ప్రభుత్వం డిమాండ్ చేశారు. స్థానిక కూసుమంచి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ మండల మహాసభ శ్యామ్ అధ్యక్షతననా జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న. ఇటికాల రామకృష్ణ నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శీటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శీటిలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని వారు అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని వారు ఆరోపించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శీటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శీటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్లేనని అయన పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను, డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముస్లర్లకు తోత్తగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్వార్, వీర సావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశ చరిత్రను, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందని అన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నది అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర నాయకులు గుండెపొంగు మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు బుర మనోజ్. మండల నాయకులు శ్యామ్, వినయ్, జ్ఞానేశ్వర్ రావు, జిల్లా నితిన్, జిల్లా వీరబాబు, యశ్మీన్, అశ్విని, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ మండల నూతన సమితి 21 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం గజ్వేల్‌లో ఏబీవీపీ భారీ నిరసన

గజ్వేల్:01 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం భారీ స్టూడెంట్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 3,000 మంది విద్యార్థులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను

దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అలివేలి రాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన సుమారు రూ.11 వేల కోట్ల బకాయిలు విడుదల కాలేదని ఆరోపించారు. దీంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫీజులు చెల్లించలేక అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాల్సిన ప్రభుత్వం బకాయిలను విడుదల చేయకుండా వారి విద్యాభ్యాసానికి ఆటంకం కలిగించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం తమ డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులంతా ఏకమై ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు సావుల ఆదిత్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవులపల్లి మహేందర్,నగర కార్యదర్శి గురు,నగర సంయుక్త కార్యదర్శి ఆర్యన్,మహిళా కన్వీనర్ అఖిల,కో-కన్వీనర్ భవానీ, శ్రీవల్లిక,లక్ష్మణ్,రాజేష్, మనితేజ్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టులతో కలిసి టీ తాగిన ఎంపీ రఘునందన్ రావు.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 01.

మెదక్ ఎంపీ మాధవేని రఘునందన్‌రావు పర్యటనలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఓ టీ స్టాల్‌లో టీ

తాగుతున్న జర్నలిస్టుల వద్దకు ఎంపీ స్వయంగా వెళ్లి వారితో కలిసి టీ తాగారు. ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులు, ప్రజా సమస్యలు, మండల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై జర్నలిస్టులతో సరదాగా ముచ్చటించారు.

గంజాయి పట్టివేత.. వ్యక్తి అరెస్ట్.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 01.

రాయపోల్ మండలం కొత్తపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద మంగళవారం వాహన తనిఖీలు నిర్వహిస్తున్న రాయపోల్ ఎస్ఐ కె.మానస, సిబ్బంది అనుమానాస్పదంగా బ్యాగ్‌తో వస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న గోధుమరంగు బ్యాగ్‌ను తనిఖీ చేయగా 42.36 గ్రాముల గంజాయి లభించింది. పోలీసుల వివరాల ప్రకారం.. పట్టుబడిన వ్యక్తి రాంసాగర్‌కు చెందిన మదికుంట గణేష్ (31)గా గుర్తించారు. గంజాయిని మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో కొనుగోలు చేసి తీసుకొచ్చినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. గతంలోనూ గంజాయి కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. గంజాయితో పాటు సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని గణేష్‌పై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో తోగుట ఎస్ఐ నవీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి: వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్:01 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. హామీలను అమలు చేయలేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నైతిక బాధ్యత వహించి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్నా ఆరు గ్యారెంటీలు,ఇతర ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని వంటేరు అన్నారు. హామీల అమలులో జాప్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమంపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరచూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై విమర్శలు చేయడం సరికాదని వంటేరు అన్నారు. కేసీఆర్‌పై వ్యాఖ్యలు చేయడం కంటే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై సీఎం దృష్టి పెట్టాలని సూచించారు. హామీలను వెంటనే అమలు చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ఆశించిన స్థాయిలో జరగలేదని వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు గజ్వేల్ పట్టణంలో వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వంటేరు వెల్లడించా రు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను 'బాకీ కార్డుల' రూపంలో ప్రజలకు వివరిస్తూ,హామీల అమలు తీరుపై ప్రజలను చైతన్యపరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వంటేరు ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ తక్షణమే రాజీనామా చేయాలి

వెయ్యి రోజులుగా గజ్వేల్ ప్రజలను పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నేతల ఆరోపణ

గజ్వేల్:01 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ ఎమ్మెల్యేగా,ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కొనసాగుతున్న కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని పట్టించుకోవడం లేదని,ఎమ్మెల్యేగా తన బాధ్యతలను నిర్వర్తించలేకపోతే తక్షణమే పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ పిలుపు మేరకు గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గజ్వేల్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తుంకుంట అంక్షారెడ్డి,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,డీసీసీ ఉపాధ్యక్షుడు మొనగారి రాజు,మాజీ కౌన్సిలర్ సమీర్ నక్క రేగొండ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 1000 రోజుల్లో పేదలు,రైతులు,మహిళలు,బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా కొనసాగింపు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు,సన్నబియ్యం,ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు వడ్డీలేని రుణాలు వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, ఎస్సీ వర్గీకరణకు సహకరించి పార్లమెంట్‌కు పంపిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదేనని వారు అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం కులగణన చేపట్టినట్లు తెలిపారు. అయితే, గజ్వేల్ ఎమ్మెల్యేగా



కేసీఆర్ గత వెయ్యి రోజులుగా నియోజకవర్గ ప్రజల మధ్య కనిపించడం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడం, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యేగా జీతభత్యాలు, ఇతర ప్రభుత్వ సదుపాయాల రూపంలో సుమారు రూ.2.24 కోట్ల ప్రజాధనం పొందుతున్నారని ఆరోపిస్తూ, బాధ్యతలు నిర్వర్తించకపోతే పదవికి రాజీనామా చేసి ప్రభుత్వానికి ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంపై భారీగా అప్పులు చేశారని, ప్రస్తుతం ఆ అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. గతంలో పనితీరు సరిగా లేదని కొందరు ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకున్న కేసీఆర్.. ప్రస్తుతం తన పనితీరుపై ఆత్మపరిశీలన చేసుకుని ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

గజ్వేల్ నియోజకవర్గ ప్రజలను కేసీఆర్ నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలకు నిరసనగా పట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క రాములు,నంగునూరి సత్యనారాయణ, జంగం రమేష్ గౌడ్, ఉడెం శ్రీనివాస్‌రెడ్డి, గాడేపల్లి శ్రీనివాస్,షరీఫ్,గుండు లక్ష్మణ్,జకీర్, జహీర్,జహంగీర్, సాయిలు,కొండల్‌రెడ్డి,ఖాదర్,గాజుల శ్రీనివాస్,మున్నా, ప్రభాకర్,అరుణ్, రాములు,జిల్లా మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న బీజేపీ నాయకుడు జస్వంత్ రెడ్డి

గజ్వేల్:01 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణానికి చెందిన మహమ్మద్ సుల్తాన్ గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతూ ఇంటికే పరిమితమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ సీనియర్ నాయకులు జస్వంత్ రెడ్డి మంగళవారం మహమ్మద్ సుల్తాన్‌ను ప్రత్యక్షంగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని,కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్న జస్వంత్ రెడ్డి,తక్షణ సాయం కింద పదివేల రూపాయల (రూ. 10,000/-) ఆర్థిక సహాయాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా జస్వంత్ రెడ్డి మాట్లాడుతూ, పక్షవాతంతో బాధపడుతున్న సుల్తాన్ కుటుంబానికి తమ వంతు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సమాజంలో ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవేందర్,లక్ష్మారెడ్డి, నవీన్,ఆనంద్,సాయి,అశోక్ తదితరులు పాల్గొన్నారు

నల్లపోచమ్మ తల్లికి పూజలు నిర్వహించిన కౌన్సిలర్ రూప వెంకటేష్

గజ్వేల్:01 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని గుండన్నపల్లి లో పురాతన నల్ల పోచమ్మ ఆలయం వద్ద గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణంలో

భాగంగా ఇటీవల అమ్మవారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు,మంగళవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన స్థానిక కౌన్సిలర్ రూప వెంకటేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని గ్రామస్తుల కోరిక మేరకు నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకోవడం జరిగిందని, ఆలయ పునర్నిర్మాణం కోసం కృషి చేస్తున్న చీదరబోయిన శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు అమ్మవారి అనుగ్రహం ఉంటుందని అన్నారు. అనంతరం చిదరబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అమ్మవారి అనుగ్రహంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని ఆలయ నిర్మాణం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు,బజరంగ్‌దళ్ అరవింద్ మాట్లాడుతూ,గ్రామస్తుల చిరకాల కోరిక నల్ల పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణమని,అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కావడం సంతోషంగా ఉందని ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు,ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

మంఖాల్ హర్షగూడ రోడ్డు పనులను పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 01,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం మంఖాల్ డబుల్ బెడ్ రూమ్ నుండి హర్షగూడ గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి కొంతకాలంగా గుంతలమయంగా మరీనా విషయం తెలిసేందే అ రోడ్డును వేయాలని

అప్పటి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని హర్షగూడ మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్ ఆద్వర్యంలో అనేకసార్లు మంత్రికి చెప్పడం వలన కొత్త రోడ్డు వైండింగ్ కోసం నిధులు మంజూరు చేసి శిలాఫలకం వేశారు. కానీ రోడ్డు వేసే లోపే ఎలక్షన్ కోడ్ రావడంతో ఆగిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న మన స్థానిక ఎమ్మెల్యే గా ఉన్న సబితమ్మ ప్రతేక్య చొరవతో రోడ్డు పనులు ప్రారంభం కావడం తెలిసిందే అట్టి రోడ్డు పనులను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హర్షగూడ మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్, బి ఆర్ ఎస్,పార్టీ నాయకులు,యూత్ క్లబ్ యూవకులు,వివిధ సంఘాల యూవకులతో కలిసి పరిశీలించారు. ఇదే విధంగా కొన్ని రోజులుగా ఆగి ఉన్న హర్షగూడ టూ మహేశ్వరం సీసీ రోడ్డును తొందరగా వేయాలని కాంట్రాక్టర్ గారిని ఆదేశించారు. రోడ్డు పనులు అమ్మ ఆదేశాల మేరకు ప్రారంబయినందున హర్షగూడ ప్రజల తరుపున హర్షగూడ మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్ ప్రత్యక ధన్యవాదలు తెలిపారు.

ఓటు హక్కు విషయంలో నిర్లక్ష్యం వద్దు

సర్ నోటీసులు అందుకున్న వారు వెంటనే స్పందించాలి: ఏసీపీ బాల శ్రీనివాస్

మౌలాలి, సెప్టెంబర్ 1 (ప్రజా కలం ప్రతినిధి):

ఓటు హక్కుకు సంబంధించిన సర్ నోటీసులు అందుకున్న వారు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా అధికారులను సంప్రదించి

తమ వివరాలను సరిచేసుకోవాలని మౌలాలి ఏసీపీ బాల శ్రీనివాస్ సూచించారు. నోటీసుల పరిష్కారానికి 40 రోజుల సమయం ఉన్నందున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నోటీసులు అందుకున్న వారు ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రం, జనన ధ్రువీకరణ పత్రం లేదా ప్రభుత్వం జారీ చేసిన ఇతర గుర్తింపు పత్రాలతో సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు.పత్రాలను పరిశీలించిన అనంతరం వివరాలను ధృవీకరించుకుని అవసరమైన సవరణలు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. మౌలాలి సర్కిల్ పరిధిలోని వినాయక్‌నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో సర్ నోటీసుల పరిష్కారం కోసం అధికారులు అందుబాటులో ఉన్నారని ఏసీపీ తెలిపారు. నోటీసులు అందుకున్న వారు గడువు ముగిసేలోపు అధికారులను సంప్రదించి తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కుకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా, తమ వద్ద ఉన్న ఆధారాలతో అధికారులను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని ఏసీపీ బాల శ్రీనివాస్ స్పష్టం చేశారు.

సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 01.

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల దౌల్తాబాద్ బోధన, బోధనేతర సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎస్ రద్దు చేసి ఉద్యోగులకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించే ఓపీఎస్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభయహస్తం మేనిఫెస్టోలో, వరంగల్ ప్రచార సభలో ప్రకటించిన విధంగా ఓపీఎస్ అమలుకు ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ అనంతరం ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించడంలో ఓపీఎస్ కీలకమని పేర్కొన్నారు.

"సీపీఎస్ రద్దు చేయాలి..

ఓపీఎస్ పునరుద్ధరించాలి'' అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ మధు శ్రీవాస్తవ సంఘీభావం తెలిపారు. అధ్యాపకులు రాజు, సుధాకర్, దయానంద్, శివకుమార్, మంగ్తా, సంపత్, శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, భాగ్యమ్మ, నాగేశ్వరరావు, పవన్‌కుమార్, సత్యనారాయణ, గంగారాం, భాను తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత అయ్యప్ప దీక్ష సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా ఎర్రం శ్రీనివాస్

గజ్వేల్:01 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

అఖిల భారత అయ్యప్ప దీక్ష సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ అయ్యప్ప స్వామి భక్తులు ఎర్రం శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ నియామక పత్రాన్ని జారీ చేసింది. గత కొన్నేళ్లుగా అయ్యప్ప స్వామి సేవలో,ఆధ్యాత్మిక,సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఎర్రం శ్రీనివాస్ సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు సమితి ప్రతినిధులు తెలిపారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అయ్యప్ప దీక్షా పరులకు, భక్తులకు సేవలను మరింత చెంతకు చేర్చడానికి,సమితి బలోపేతానికి ఆయన కృషి చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన అఖిల భారత అయ్యప్ప దీక్ష సమితి పెద్దలకు,గురుస్వాములకు ఎర్రం శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుంటూ జిల్లాలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు. ఎర్రం శ్రీనివాస్ నియామకం పట్ల గజ్వేల్ నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అయ్యప్ప భక్తులు,పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు



పాత పెన్షన్ కోసం.. పోరుబాట!

- నవంబర్ 17న సామూహిక సెలవుకు సిద్ధం కావాలి.

- సీపీఎస్ రద్దు.. పాత పెన్షన్ పునరుద్ధరణే ఉద్యోగుల ప్రధాన డిమాండ్.

కరీంనగర్, సెప్టెంబరు 01 (ప్రజా కలం ప్రతినిధి) :

సెప్టెంబరు 1, 2004న పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను అమలు చేయడం ద్వారా రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్ సామాజిక భద్రతను ప్రశ్నార్థకంగా మార్చారని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు షేక్ నిసార్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కె.కృష్ణమాచారి, అసోసియేట్ ప్రెసిడెంట్ జి.శివరాం ఆవేదన వ్యక్తం చేశారు,సీపీఎస్ అమలై 22 ఏళ్లు పూర్తయినా ఓపీఎస్ పునరుద్ధరించకపోవడంతో మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు, నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు, మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌ను ప్రభుత్వానికి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆగస్టు 28న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరై పాత పెన్షన్ విధానం పునరుద్ధరణపై తమ ఆకాంక్షను ప్రభుత్వానికి స్పష్టంగా తెలియజేశారని జిల్లా నాయకులు పేర్కొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించిన నవంబర్ 17వ తేదీని 'మేనిఫెస్టో డే' గా పాటిస్తూ, ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సామూహిక సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని యూనియన్ జిల్లా నాయకత్వం పిలుపునిచ్చిందని తెలిపారు,సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు భాగస్వామి కావాలని కోరారు.

నవంబర్ 17న సామూహిక సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి ఉద్యోగుల ఐక్యతను, పాత పెన్షన్‌పై ఉన్న బలమైన ఆకాంక్షను తెలియజేయాలని పిలుపునిచ్చారు.

ఖర్గేపై అవమానకర చర్యలకు వ్యతిరేకంగా పోలీసులకు ఫిర్యాదు

మహేంద్ర భట్ తదితరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని రాజ 57 ఎం బి ఎస్ సి హక్కుల పరిరక్షణ ఫోరం డిమాండ్

హైదరాబాద్:01 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు,కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఉద్దేశించి జరిగినట్లు ఆరోపిస్తున్న 'శుద్ధీకరణ కార్యక్రమం'పై ఎస్ సి 57 ఎం బి ఎస్ సి హక్కుల పరిరక్షణ ఫోరం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బి ఎన్ ఎస్ ఎస్), 2023లోని సెక్షన్ 173 ప్రకారం ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని, ఉత్తరాఖండ్ బీజేపీ అధ్యక్షుడు మహేంద్ర భట్‌తో పాటు ఇతరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం 2026 ఆగస్టు 8న ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో మల్లికార్జున ఖర్గే పాల్గొన్న ప్రజాసభ అనంతరం అదే ప్రదేశంలో కొంతమంది బీజేపీ కార్యకర్తలు 'శుద్ధీకరణ కార్యక్రమం' నిర్వహించినట్లు మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం అందిందని బైరి వెంకటేశం తెలిపారు. షెడ్యూల్డ్ కులానికి చెందిన ప్రముఖ నాయకుడు అక్కడికి రావడం వల్ల ఆ ప్రదేశం అపవిత్రమైందనే భావనను వ్యక్తం చేసేలా ఈ కార్యక్రమం నిర్వహించారని ఆయన ఆరోపించారు. ఇటువంటి చర్యలు రాజ్యాంగం కల్పించిన సమానత్వ సూత్రాలకు, కుల వివక్ష నిర్మూలన లక్ష్యాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని మహేంద్ర భట్ మీడియా ముందు సమర్థిస్తూ చేసినట్లు పేర్కొన్న వ్యాఖ్యలు కుల వివక్ష భావజాలాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు షెడ్యూల్డ్ కులాల వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉండటంతో పాటు అస్పృశ్యతను ప్రోత్సహించే ప్రయత్నంగా పరిగణించాలని కోరారు. భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్), 2023లోని సంబంధిత నిబంధనలతో పాటు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నిరోధక) చట్టం,1989 కింద చర్యలు తీసుకోవాలని పోలీసులను విజ్ఞప్తి చేశారు. ఘటనకు సంబంధించిన వీడియో రికార్డులు,మీడియా కథనాలు,సామాజిక మాధ్యమాల్లోని ఆధారాలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను సేకరించి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. "కుల ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులను కాపాడాల్సిన అవసరం ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని బైరి వెంకటేశం అన్నారు.

420 హామీలపై బీఆర్ఎస్ సమరశంఖం!

-2 నుంచి 7 వరకు వరుస నిరసనలు.. బాకీ కార్డు ఉద్యమం..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 1 (ప్రజా కలం) ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ సెప్టెంబర్ 2 నుంచి 7 వరకు పటాన్‌చెరు నియోజకవర్గంలో వరుస నిరసనలకు సిద్ధమైంది. బాకీ కార్డు ఉద్యమంతో పాటు ప్రజా సమస్యలపై ఆందోళనలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరులో పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులతో సమావేశమైన ఆయన, బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతోపాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, వాటి అమలులో విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇవ్వాల్సిన బకాయిలపై సీఎం రేవంత్‌రెడ్డి గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

సెప్టెంబర్ 2న ర్యాలీ, బాకీ కార్డుల పంపిణీ 3న విద్యార్థులు, యువత సమస్యలపై ర్యాలీలు 4న కొల్లూరులో ధర్నా 5న రైతు సదస్సు; 6న తాగునీరు, వీధి దీపాలు, శాంతిభద్రతలపై ర్యాలీ; 7న ప్రజావాణిలో వినతిపత్రాల సమర్పణ చేపట్టనున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ సమన్వయకర్త ఆదర్శ్‌రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతి నిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

సర్ నోటీసు ల కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జివిఆర్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 01, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్ పల్లి డివిజన్ మరియు ప్రశాంత్ నగర్ డివిజన్ లకి సంబందించిన సర్ కార్యక్రమంలో లో భాగంగా ఓటర్లకు నోటీసుల పంపిణి కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్). ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున, ప్రశాంత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చందర్ రావు, ఫాల్గుణరావు, మేకల సుదర్శన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో పేద కుటుంబానికి కాంగ్రెస్

-జయమ్మకు సీఎం సహాయనిధి చెక్కు అందజేత..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 1 (ప్రజా కలం) ప్రతినిధి

ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహాయం అర్హులకు చేరేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలకు



ఈ సహాయం కొంత ఊరటనిస్తూ,కష్టకాలంలో అండగా నిలుస్తోంది. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మార్గదర్శకత్వంలో అమీన్‌పూర్ నివాసి కడియాల జయమ్మకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా జయమ్మ కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మంజూరు చేసిన సహాయం వారికి ఆర్థికంగా ఉపయోగపడుతుందని తెలిపారు. పేదలు,నిరుపేద కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా స్థానికంగా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం పట్ల జయమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

బాధితులను పరామర్శించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 01.

దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామానికి చెందిన కర్రె యాదమ్మ రోడ్డు ప్రమాదంలో గాయపడి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి ఆసుపత్రికి వెళ్లి యాదమ్మను పరామర్శించారు.

అలాగే బీఆర్ఎస్ నాయకులు భీమసేన తమ్ముడు ఐదు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ నల్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు బాలశేఖర్ రెడ్డి, మద్దెల మల్లేష్, నల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



రూ. 14 వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

మోర్తాడ్ తహసీల్దార్‌కు బీసీ ఎస్సీ ఎస్టీ - జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ వినతి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)సెప్టెంబర్ 01:

రాష్ట్రంలో నిలిచిపోయిన రూ. 14 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ – జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేశాయి. మంగళవారం మోర్తాడ్ మండల

కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఉమేష్ మహారాజ్ మాట్లాడుతూ.. తెలంగాణలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ప్రభుత్వం వద్దే పెండింగ్‌లో ఉండిపోయాయని మండిపడ్డారు. సకాలంలో ఫీజులు చెల్లించలేక ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల పేద విద్యార్థులు కళాశాలల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల విడుదల ఆలస్యం కావడం వల్ల ఎంతో మంది చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయని, మనస్తాపంతో కొందరు విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దుర్భర పరిస్థితి వల్ల రాష్ట్రంలో దాదాపు కోటి మంది కుటుంబ సభ్యులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించి, నిరుపేద విద్యార్థులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉన్నత చదువులు చదువుకునేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ–జెఎసి మండల నాయకులు రాజారామ్, బాబురావు, గంగాధర్, ఇందూర్ రాజు, దోమకొండ రాజేశ్వర్,కాశీరాం,జర్నలిస్టు అంగుళి మాల తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌పై అనుచిత రాతలు

: హమారా ప్రసాద్‌పై కేసు నమోదు

- పుస్తకాన్ని వెంటనే నిషేధించాలి

- దళిత సంక్షేమ సంఘం, జేఏసీ నాయకుల డిమాండ్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 01:

భారత రాజ్యాంగ నిర్మాత, విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌ను కించపరుస్తూ, బహుజనుల మనోభావాలను దెబ్బతీసే విధంగా "కల్పిత నాయకుడు" అనే వివాదాస్పద పుస్తకాన్ని రాసిన హమారా ప్రసాద్ (అమర ప్రసాద్)పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మోర్తాడ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దళిత సంక్షేమ సంఘం మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ

మోర్తాడ్ మండల శాఖల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ అధికారికి ఈ మేరకు మంగళవారం ఫిర్యాదు సమర్పించారు.

ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. సమాజంలో కుల విద్వేషాలను రేకెత్తించేందుకు, సమాజ సమానత్వం కోసం పోరాడిన జాతీయ నాయకుడి ప్రతిష్టను మసకబార్చేందుకు కొందరు మనువాద శక్తులు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. హమారా ప్రసాద్ రాసిన సదరు వివాదాస్పద పుస్తకాన్ని ప్రభుత్వం వెంటనే స్పందించి దేశవ్యాప్తంగా నిషేధించాలని, సమాజంలో అశాంతిని రేపుతున్న సదరు రచయితను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తక్షణమే అరెస్టు చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మల్లూరి రాజారాం, ఉపాధ్యక్షుడు జాంబవ చమార్, ప్రధాన కార్యదర్శి ఎం. గంగాధర్, అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మోర్తాడ్ మండల నాయకులు ఉమేష్ మహారాజ్, ఇందుర్ రాజు, దోమకొండ రాజు, జర్నలిస్టు అంగుళీ మాల తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

త్వరలోనే బట్టాపూర్ జీపీ భవన ప్రారంభోత్సవం

నూతన భవనాన్ని పరిశీలించిన ఏఈ, సర్పంచ్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 01:

ఏర్గట్లమండల పరిధిలోని బట్టాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైందని పంచాయతీరాజ్ ఏఈ షరీఫ్, స్థానిక సర్పంచ్ భూషణవేణి ప్రవీణ్ యాదవ్ తెలిపారు. మంగళవారం వారు ఉపసర్పంచ్ మూడ్ దయానంద్‌తో కలిసి నూతన భవన నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అన్ని రకాల అత్యాధునిక వసతులతో ఈ నూతన పంచాయతీ భవనాన్ని నిర్మించినట్లు పేర్కొన్నారు. భవన నిర్మాణం పూర్తిగా పూర్తయిందని, త్వరలోనే ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సమక్షంలో దీనిని ఘనంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను గాలికొదిలేసింది

-ప్రజా సమస్యలపై సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ పోరుబాట

-ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

ఆలేరు,సెప్టెంబర్ 1 (ప్రజా కలం)

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని,ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్ విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు వెయ్యి రోజులు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేసి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు భిక్షమయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, రైతులు,మహిళలు, విద్యార్థులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మహిళలకు రూ.2,500 ఏమైంది?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు రూ.2,500 అందజేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఆ హామీ అమలుకు నోచుకోలేదని భిక్షమయ్య గౌడ్ అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీ ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పినా పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతుబంధు విషయంలో కూడా స్పష్టత లేకుండా రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని విమర్శించారు.రైతులకు అవసరమైన సమయంలో రైతుబంధు అందడం లేదని, రైతు బీమా విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. మరోవైపు యూరియా,డీఏపీ కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, ఎరువుల కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.

రైతు కూలీలకు రూ.12,500 హామీ ఎక్కడ?

రైతు కూలీలకు రూ.12,500 ఆరు నెలలకోసారి ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందని భిక్షమయ్య గౌడ్ ప్రశ్నించారు. పింఛన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయకపోవడం దారుణమన్నారు. విద్యార్థులు, బీసీలు,మహిళలు,రైతులు, రైతు కూలీలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్‌ను కించపరిచే వ్యాఖ్యలు సరికాదు

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 13 ఏళ్ల పాటు నిరంతరం పోరాడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని భిక్షమయ్య గౌడ్ అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలకు దిగడం సమంజసం కాదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణలోని అన్ని వర్గాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.

ప్రజల తరపున బీఆర్ఎస్ ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం ఎదురుదాడికి దిగుతోందని విమర్శించారు. ప్రజా సమస్యలను ప్రస్తావించినందుకు అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని భిక్షమయ్య గౌడ్ అన్నారు.

ఆలేరు నియోజకవర్గంలో సాగునీటి సమస్య తీవ్రం

ఆలేరు నియోజకవర్గంలో సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం,దేవాదుల ప్రాజెక్టుల ద్వారా నీటిని అందించాల్సి ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందడం లేదన్నారు.గోదావరిలో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ ఎత్తిపోతల ద్వారా రైతులకు నీటిని అందించకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

కాళేశ్వరం నీళ్లు ఆలేరు ప్రాంతానికి వస్తే రైతులు లబ్ధి పొందుతారని,అయితే రాజకీయ కారణాలతో ప్రాజెక్టు నీటిని వినియోగించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.దేవాదుల కాల్వల ద్వారా కూడా పూర్తి స్థాయిలో నీటిని అందించకపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.వర్షాలు సకాలంలో లేక, సాగునీరు అందక రైతులు నారుమళ్లు ఎండిపోయే పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవడంతో పాటు పెండింగ్ సాగునీటి పనులను పూర్తి చేసి ఆలేరు నియోజకవర్గానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం అధికారంలో ఉన్నప్పుడు ప్రజల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతామని భిక్షమయ్య గౌడ్ స్పష్టం చేశారు.ఆలేరు నియోజకవర్గంలో రోడ్లు, సాగునీరు, రైతుల సమస్యలు, ఎరువుల కొరత తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, రైతులు,మహిళలు, విద్యార్థులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని భిక్షమయ్య గౌడ్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 01,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం, తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిర్యల పరిధిలోని శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అత్యంత వైభవంగా జరిగిన కళ్యాణోత్సవ కార్యక్రమంలో మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం, నియోజకవర్గ ప్రజలందరిపై శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుకున్నారు

మహాధర్నాకు కదిలిన వేల్పూర్ మండల పీఆర్‌టీయూ నాయకులు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 01:

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో

నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి వేల్పూరు మండల పీఆర్‌టీయూ నాయకులు భారీగా తరలివెళ్లారు. పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దామోదర్ రెడ్డి, బిక్షంగౌడ్ పిలుపు మేరకు మండల కమిటీ సభ్యులు ధర్నాలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ నిజామాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జలంధర్, వేల్పూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోడ దేవానందం, అప్పెన రాకేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పతాని గంగాధర్, జిల్లా కార్యదర్శి కపిల్ పాల్గొన్నారు. వీరితో పాటు మండల కార్యవర్గ సభ్యులు చంద్రదేవ్, సుంకం జీవన్, గంగా కిషన్, నంబి శ్రీనివాస్, మనోహర్ తదితరులు ఉద్యమంలో భాగస్వాములయ్యారు.

భూ రీసర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

భుదాన్ పోచంపల్లి సెప్టెంబర్ 1(ప్రజా కలం)

మంగళవారం పోచంపల్లి మండలం అబ్దుల్లాపూర్ నగర్ గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్

జయంతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రీసర్వే పనుల పురోగతి, సర్వే నిర్వహణ విధానం, భూ సరిహద్దుల నిర్ధారణ తదితర అంశాలను పరిశీలించారు. రీసర్వే పనులను నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రీసర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి సుజాత, మండల సర్వేయర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మలరామారం మండలంలో సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఉద్యోగుల నిరసన

బొమ్మలరామారం, సెప్టెంబర్ 1 (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్య కార్యాచరణ కమిటీ (ఒ+జీూజ) పిలుపుమేరకు మంగళవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా,బొమ్మలరామారం మండల తహసిల్దార్ కార్యాలయంలో సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్స్ నిరసన వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా ఇన్చార్జ్ తహసిల్దార్ సునీల్ కుమార్ మాట్లాడుతూ 2004 నుండి ప్రభుత్వ ఉద్యోగుల పాలిట పెనుభూతంగా ఉన్నటువంటి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.అలాగే మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.శ్యామల మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఉద్యోగులకు రావాల్సినటువంటి పిఆర్ సి,ఆరు డిఏ లను వెంటనే ప్రకటించాలని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ మైలారం సత్తయ్య మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన డిఏ లను వెంటనే కట్టించాలని హెల్త్ కార్డ్ ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు లేనిపక్షంలో అమలు అయ్యే వరకు నిరసన కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,జిపిఓలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు టి.రవీంద్ర,గోపాల్, దాన్,రాజ్ కుమార్,జి.వెంకన్న,ఎల్వి రమణ,నవీన్,విజయశాంతి,వెన్నెల, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం ద్వారా మహిళలకు ఆర్థిక సాయం

మల్కాజిగిరి,సెప్టెంబర్ 1 (ప్రజా కలం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం ద్వారా మౌలాలి డివిజన్‌కు చెందిన అర్హులైన మైనారిటీ వితంతువులు, ఒంటరి మహిళలకు

రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు రూ.50 వేల విలువైన చెక్కులను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందజేశారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు 186 మౌలాలి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం మైనారిటీ మహిళల ఆర్థిక స్వావలంబనకు అందిస్తున్న సహాయం అభినందనీయమన్నారు.అర్హులైన మరింత మంది మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రటరీ వకీల్ సలీం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హమీద్, ఫారూఖ్, షకీల్, ప్రేమ్, జాన్వి తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, మైనంపల్లి హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మైనంపల్లి

మల్కాజిగిరి,సెప్టెంబర్ 1 (ప్రజా కలం ప్రతినిధి):

మల్కాజిగిరి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అవుసుల శ్రీధర్ తండ్రి ఇటీవల మృతి చెందడంతో,మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అదేవిధంగా యాతం నగేష్ యాదవ్ కుమారుడు సతీష్ యాదవ్ ఇటీవల హఠాన్మరణం చెందడంతో,మైనంపల్లి హనుమంతరావు వారి నివాసానికి

వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.సతీష్ యాదవ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని మైనంపల్లి హనుమంతరావు తెలిపారు.ఈ కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్, మురుగేష్,సంపత్ గౌడ్, వినోద్ యాదవ్,ప్రవీణ్, ఎస్ అర్ ప్రసాద్,జి ఎన్ వి సతీష్,సత్యనారాయణ,బాబు, పార్థసారధి,నరేష్, సంతోష్ రాందాస్, ప్రసాద్ యాదవ్,రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్ఐసీ 70వ వార్షికోత్సవం

సంగారెడ్డి సెప్టెంబర్ 01 ప్రజా కలం ప్రతినిధి :

భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి 70వ వార్షికోత్సవం సందర్భంగా సంగారెడ్డిలోని ఎల్ఐసి కార్యాలయంలో జరిగిన ఇన్సూరెన్స్ వారోత్సవాలు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎల్ఐసీ డే సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీమతి బి. సౌజన్య మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోని సభ్యులకు ఎల్ఐసి పాలసీ కలిగి ఉండాలని ఎల్ఐసి ఏజెంట్లు పాలసీదారుల కొరకు కష్టపడుతూ పాలసీదారులకు సేవలు అందిస్తారని న్యాయవ్యవస్థ చట్టాలపై మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం--2013 (పోక్స్ యాక్ట్) పై న్యాయ అవగాహన కల్పించారు. పని ప్రదేశాల్లో మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి సంస్థ బాధ్యత అని తెలిపారు. మహిళలపై లైంగిక వేధింపులను నివారించడం, బాధిత మహిళలకు చట్టపరమైన రక్షణ కల్పించడం పోక్స్ చట్టం ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. పని ప్రదేశంలో లైంగిక వేధింపులుగా పరిగణించబడే అంశాలు, ఫిర్యాదు చేసే విధానం, అంతర్గత ఫిర్యాదుల కమిటీ పాత్ర బాధ్యతలు, ఫిర్యాదులపై విచారణ ప్రక్రియ తదితర అంశాలను ఉద్యోగులు, ఎల్ఐసీ ఏజెంట్లు ఇతర సిబ్బందికి వివరించారు. ఫిర్యాదుల విషయంలో గోప్యతను పాటించడం, బాధితులకు అవసరమైన సహకారం అందించడం వంటి అంశాల ప్రాముఖ్యతను తెలియజేశారు. మహిళలు తమ హక్కులు చట్టపరమైన రక్షణలపై అవగాహన కలిగి ఉండాలని, పని ప్రదేశంలో ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా చట్టబద్ధమైన మార్గంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. పని ప్రదేశంలో పరస్పర గౌరవం, సమానత్వం మరియు సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ శ్రీ బాలరాజు . డిప్యూటీ మేనేజర్ రామారావు ఎల్ఐసీ ఉద్యోగులు రఘునందన్ సౌమ్య గీత, అరవింద రాజారాం రెడ్డి లక్ష్మణ్. ప్రభాకర్. ఏజెంట్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి

-రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

మహేశ్వరం, సెప్టెంబర్ 01 (ప్రజా కలం):

తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహేశ్వరం మండలం, తుక్కుగూడ డివిజన్ పరిధిలోని రావిర్యాల గ్రామంలో కొలువైన శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళవారం ఆయన పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డితో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క, లక్ష్మారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలంగాణ ప్రజలపై ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రత్యేక స్థానం ఉందని వారు పేర్కొన్నారు. గ్రామ దేవతగా ఎల్లమ్మ తల్లిని కొలిచే భక్తుల విశ్వాసం తరతరాలుగా కొనసాగుతోందన్నారు. ప్రజల విశ్వాసాలు, సంప్రదాయాలను గౌరవిస్తూ అమ్మవారి సన్నిధిలో పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజా సంక్షేమం మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నట్లు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఎల్లమ్మ తల్లిని ప్రార్థించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహేశ్వరం ధనేశ్వరం కావాలంటే ఫ్యూచర్ సిటీలో కలపాలి

- మహేశ్వరంలో ఉన్న గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపితేనే అభివృద్ధి సాధ్యం
- బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు మాత్రమే ఎందుకు విలీనానికి ఒప్పుకోవడం లేదు - మద్దతు తెలిపిన దేపా భాస్కర్ రెడ్డి
- ఫ్యూచర్ సిటీ జేఏసీ రిలే నిరాహార దీక్ష లో పాల్గొని మద్దతు తెలిపిన మహేశ్వరం జర్నలిస్టులు
- జేఏసీ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలే నిరాహారదీక్షలు ముగింపు

మహేశ్వరం, సెప్టెంబర్ 01, (ప్రజా కలం)

భారత్ ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలను పూర్తిగా విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఫ్యూచర్ సిటీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రెండు రోజుల రిలే నిరాహారదీక్షలు మంగళవారం ముగిశాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ నిరసనకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక జర్నలిస్టులు సంఘీభావం తెలిపారు. జేఏసీ ఛైర్మన్ వత్తుల రఘుపతి మాట్లాడుతూ.. మహేశ్వరం మండలం, పరిధిలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేస్తే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. భవిష్యత్ తరాలకు గొప్ప నగరాన్ని అందించిన వారమవుతామని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ ఏర్పాటుపై కొన్ని రాజకీయ శక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఫ్యూచర్ సిటీని రద్దు చేసి ఫార్మా సిటీ ఏర్పాటు చేస్తామని చెబుతున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీ ద్వారా ఐటీ, పరిశ్రమలు, విద్య, వైద్యం, స్పోర్ట్స్ సిటీ, విల్లాస్, స్కిల్ యూనివర్సిటీ, రియల్ ఎస్టేట్ రంగాలు అభివృద్ధి చెందడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రఘుపతి అన్నారు.

మద్దతు తెలిపిన దేపా భాస్కర్ రెడ్డి

రిలే నిరాహారదీక్షకు టీపీసీసీ మెంబర్ దేపా భాస్కర్ రెడ్డి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. గతంలో ఫార్మా సిటీ వద్దని స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అడ్డుకున్నారని అన్నారు. ప్రస్తుతం అభివృద్ధికి బాటలు వేస్తున్న ఫ్యూచర్ సిటీని చూసి ఓర్వలేకే మహేశ్వరం మండల విలీనాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

జర్నలిస్టుల సంఘీభావం

మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కట్టెకొమ్ముల జగన్ రెడ్డి, టీడబ్ల్యూజెఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడాక నర్సింహా ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షకు స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కూడా సంఘీభావం తెలిపారు. మహేశ్వరం మండలంతో పాటు అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని జేఏసీ డిమాండ్‌కు మద్దతు ప్రకటించారు. అనంతరం నల్గొండ రిటైర్డ్ ప్రొఫెసర్ నరసింహా రావు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు కర్నాటి మనోహర్, ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్, సలహాదారు జగన్ రెడ్డి, కాకి ఈశ్వర్ ముదిరాజ్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఈశ్వర్ నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోతర్ల సుదర్శన్ యాదవ్, లాజర్, షేక్ హాజీ బాబా, పరిగి రాఘవేందర్ రెడ్డి, విట్టల్ నాయక్, మల్లేష్ ముదిరాజ్, జంగయ్య ముదిరాజ్, కాకి యాదగిరి, కర్రోళ్ల రాములు, దోమ శ్రీనివాసరెడ్డి, హరికృష్ణ ముదిరాజ్, మహమ్మద్ ఇర్షాద్, కాకి మల్లేష్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో

వి. ఐ.పి లకే పెద్దపీట

- అవస్థలు పడ్డ సామాన్య భక్తులు
- ఆలయానికి ఆదాయం ఫుల్ సౌకర్యాలు నిల్
- భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన ఆలయ పాలకవర్గం
- అన్నీ చూసుకోవాల్సిన ఈవో మౌనం -ఈవో పై భక్తుల ఆగ్రహం
- సౌకర్యాలు లేక ఎండలో గంటల తరబడి వేచి ఉన్న మహిళలు, వృద్ధులు

మహేశ్వరం సెప్టెంబర్ 01,(ప్రజా కలం)

రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ బోనాల పండుగ సందర్భంగా ఆలయ యాజమాన్యం తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, వి ఐ పి ల రాకతో ఆలయ అధికారులు వారి సేవల్లోనే నిమగ్నమయ్యారని,ఫలితంగా సామాన్య భక్తులను పట్టించుకోలేదని విమర్శలు వెల్లువెత్తాయి. ఆలయ ఈఓ వి ఐ పి సేవల్లోనే మునిగితేలారని భక్తులు ఆరోపించారు. ఎండలో గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉన్న సామాన్య భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. తాగునీరు, నీడ వసతి లేకపోవడంతో మహిళలు, వృద్ధులు అవస్థలు పడ్డారు.

క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నం

లక్షకు పైగా భక్తులకు అన్ని వసతులు కల్పించామని ఆలయ ఈఓ చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని భక్తులు మండిపడ్డారు. వి ఐ పి లకు ఒక న్యాయం, సామాన్య భక్తులకు మరో న్యాయమా?" అని భక్తులు ప్రశ్నించారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఆలయ యాజమాన్యం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు.

బోనాల వంటి పెద్ద ఉత్సవంలో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

గిరిజన బిడ్డ శిరీషకు న్యాయం చేయాలి

నిందితుడిని ఎన్కౌంటర్ లో శిక్షించాలి

మహేశ్వరం ఏబీవీపీ రాజేష్

మహేశ్వరం, సెప్టెంబర్ 01,(ప్రజా కలం).

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో గిరిజన బిడ్డ శిరీషకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిందితుడి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర వనవాసి కన్వీనర్ రాజేష్ మాట్లాడుతూ, గిరిజన యువతి శిరీషపై జరిగిన అత్యంత దారుణ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు బాధ్యుడైన నిందితుడిపై చట్టప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకొని త్వరితగతిన శిక్ష అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజేష్ మాట్లాడుతూ, "గిరిజన బిడ్డలు ఈ సమాజంలో భద్రంగా తిరగకూడదా? గిరిజనులు బాగుపడకూడదా?" అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గిరిజనులపై జరుగుతున్న దారుణాలను అరికట్టడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని కోరారు. అలాగే, ఈ ఘటనలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు నగర్ కార్యదర్శి ప్రణీత్ సయీద్, అభ్లీష, రోహిత్,సాయి కార్తీక్, చింటూ,శృతి నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏబీవీపీ డిమాండ్లు: శిరీష హత్య కేసులో నిందితుడిపై అత్యంత కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలి. గిరిజన మహిళలు, విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

ఆదిలాబాద్ కాంగ్రెస్‌లో భగ్గుమన్న విభేదాలు

అదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు నరేష్ జాదవ్ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. పార్టీలో తనకు తగిన గుర్తింపు, విలువ ఇవ్వడం లేదని, నరేష్ జాదవ్ ప్రతి విషయంలోనూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ పార్టీ నేతలను విస్మరిస్తున్నారని ఆరోపిస్తూ ఆయన అధిష్ఠానం వద్ద తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఆడే గజేందర్ తన అనుచరులు, పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి భారీ కాన్వాయ్‌తో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. అక్కడ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను నేరుగా కలిసి జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై ఫిర్యాదు చేయనున్నారు. ముఖ్యంగా ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ పీఏసీ కమిటీలో తనకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై గజేందర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీనికితోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ల ఎంపిక ప్రక్రియలో బోథ్ నియోజకవర్గానికి చెందిన ఆశావహుల పేర్లను పక్కనబెట్టి, డీసీసీ అధ్యక్షుడు తన ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆయన వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. జిల్లా అధ్యక్షుడి వ్యవహారశైలి వల్ల పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పెరిగిపోతున్నాయని, క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకులకు అన్యాయం జరుగుతోందని ఆడే గజేందర్ అనుచరులు ఆరోపిస్తున్నారు.

22ఏ కోసం పోరుబాట

హైదరాబాద్ : తెలంగాణలో ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తుతూ పార్టీని బలోపేతం చేసుకునే దిశగా బీజేపీ ముందుకు సాగుతోంది. ఇటీవల విద్యార్థుల ఫీజు బకాయిల చెల్లింపును డిమాండ్ చేస్తూ విజయవంతంగా దీక్ష నిర్వహించిన బీజేపీ నాయకత్వం... తాజాగా రాష్ట్ర ప్రభుత్వ విధివిధానాలకు వ్యతిరేకంగా మరో రెండు ప్రధాన పోరాటాలకు సన్నద్ధమవుతోంఈ క్రమంలో నిషేధిత 22ఏ జాబితాలో చేర్చిన భూముల వ్యవహారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల (సెప్టెంబర్) 5, 6 తేదీల్లో బీజేపీ నేతలు భారీ దీక్ష చేపడుతున్నారు. ఈ దీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై చర్చించేందుకు ఈరోజు నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నేతృత్వంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. మరోవైపు, ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ లోని అసెంబ్లీ వరకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ 'రైతు యాత్ర' చేపడుతున్నారు.

బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి పిరికిపంద చర్య

కందుకూరు చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం

బిజెపి కందుకూరు మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 01,(ప్రజా కలం)

నిన్న నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు దాడి చేయడం గుండా గిరి చేయడం హేయమైన చర్య అని బిజెపి కందుకూరు మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి అన్నారు ఈరోజు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కందుకూరు మండల పరిధిలోని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తేరటి లక్ష్మణ్ ముదిరాజ్ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు పల్లె కృష్ణగౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు జిల్లా నాయకులు జిట్టా రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు దాడి చేయాల్సింది బిజెపి పార్టీ కార్యాలయం పై కాదు అని వృద్ధులకు 4000 పింఛన్ ఇస్తానని మోసం చేసిన రేవంత్ రెడ్డి ఇంటి పై దాడి చేయాలని అన్నారు అదే కాకుండా రెండుసార్లు రైతుబంధు కాదు మూడుసార్లు రైతుబంధు ఇవ్వాలని ఇవ్వకుండా రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి పార్టీ కార్యాలయాన్ని ముట్టడి చేయాలని అదేవిధంగా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముట్టడి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గూండాల్లాగా వ్యవహరిస్తున్నారని ప్రజాస్వామ్యంలో దాడులకు బెదిరింపులకు తావు లేదు అని ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం సహజం అయితే పార్టీ కార్యాలయాలపై దాడి పరిష్కారం కాదని అన్నారు. ఎమర్జెన్సీ ముగిసి దశాబ్దాలు గడిచినా ప్రశ్నించే గొంతులను అలచివేయాలనే ధోరణి ఎక్కడ కనిపించినా దాని ప్రజాస్వామ్య వాదులంతా వ్యతిరికించాలని భావజాలాన్ని భావజాలంతోనే ఎదుర్కోవాలి దాడులతో కాదు అని అన్నారు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు ఓటు బ్యాంకుతో మీకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్లబోలు నర్సింహారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఏగ్గిడి సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శులు చిలుకల రఘునందన్, గౌర ప్రభాకర్, మాసన్న గారి వెంకట్ రెడ్డి, సర్పంచ్ సంగం కందుకూరు మండల అధ్యక్షుడు రమేష్ దాసర్లపల్లి సర్పంచ్ బాలరాజ్, మండల నాయకులు దయాకర్, ముదిరాజ్ విమోచన నాయకులు సామ సురేందర్ రెడ్డి, వరుణ్ జైత్వారం ఉప సర్పంచ్ నవీన్, ఆకుల మేళాల ఉపసర్పంచ్ సురేష్, కళ్లెం చెన్నారెడ్డి, కళ్లెం సుధాకర్ రెడ్డి సామల దయాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ రాములు,మల్లేష్ ఆంజనేయులు గౌడ్, సురేష్, ప్రవీణ్, పాండు, శ్రీశైలం, గణేష్, చంద్రయ్య నరసింహ ఆంజనేయులు యాదవ్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నిర్వహించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మహేశ్వరం,సెప్టెంబర్ 01,(ప్రజా కలం)

జీహెచ్ఎంసీ పరిధి రావిరాల లో కొలువైన శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి , రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు టి.ప్రకాష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఐ.ఎన్ టీ యూ సీ జనరల్ సెక్రటరీ, శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయ ట్రస్టీ మెంబర్, జల్ పల్లి డివిజన్ ఐ.ఎన్ టీ యూ సీ ప్రెసిడెంట్ నవీన్ గౌడ్, తుక్కుగూడ డివిజన్ ఐ.ఎన్ టీ యూ సీ జనరల్ సెక్రటరీ అభిషేక్, నాయకులు మహేశ్, సాయి, సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి

-శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 01,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవస్థానంలో నిర్వహించిన 43వ వార్షిక బోనాల ఉత్సవాలు కళ్యాణ మహోత్సవంలో మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారీగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రేణిగుంట పట్టణంలో మద్యం షాపులు తొలగించాలి

రేణిగుంట : రేణిగుంట పట్టణంలో నూతనంగా పెట్టిన "ఆధ్యా వైన్ షాప్, సర్వేశ్ వైన్ షాప్" లను తక్షణమే తొలగించి ఊరు బయటకు తరలించాలని రేణిగుంట సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో గత నెల రోజులుగా మద్యం షాపులను తొలగించాలని జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎక్సైజ్ శాఖ ఎస్పీకి, మండల తాసిల్దార్ కు, రేణిగుంట అర్బన్ సిఐ కు, డీఎస్పీ కి, దశల వారిగా ప్రజల సంతకాలతో వినతి పత్రాలు స్థానిక మహిళలు ఇచ్చినా కూడా అధికారులు, ప్రభుత్వం నుండి స్పందన లేదని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అందుచేత ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం, "ఆధ్య వైన్స్ షాపు" వద్ద ధర్నా, పాంచాలినగర్ లో 9 రోజులు "వీధి నిరసనలు" చేసి గంగమ్మ జాతర సందర్భంగా తాత్కాలికంగా విరమించడం జరిగిందని, అందుచేత రెండో దశలో "వీధి నిరసన దీక్షలు" చేయాలని మహిళా సంఘం భావించి రేణిగుంట డిఎస్పి ని కలిసి వినతి పత్రం ఇచ్చిన వీధి నిరసన దీక్షలకు అనుమతి ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ప్రజా పోరాటాలకు కాకుండా.. రేణిగుంటలో "కరపత్రాలు ఇంటింటికి పంపిణీ" చేస్తున్న తెలుగుదేశం పార్టీ ప్రచారానికి అనుమతిస్తారా? అని సూటిగా ప్రశ్నించారు. రేణిగుంట పట్టణంలో మద్యం షాపులు తొలగించాలని ఐద్వా మహిళా సంఘం చేపట్టే ఏ పోరాటానికైనా, రేణిగుంట సిపిఎం పార్టీ అండగా నిలబడుతుందని శుక్రవారం నాడు పత్రిక ప్రకటన ద్వారా సిపిఎం నేత కొండ్రెడ్డి హరినాథ్ తెలిపారు.